301975

ఆగస్టు నెల భారతి
వెలువడింది!
సాంఘిక, విజ్ఞాన, సారస్వత విషయములపై రచనలతో కథలతో విమర్శలతో వెలువడు ఉత్తమ శ్రేణి మాసపత్రిక.
తప్పక చదవండి!

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 131

"విశాఖ ఫ్లోర్ మిల్సు" వారి
ప్రఖ్యాతిపొందిన 'నాగతిబ్రాండ్' మైదా, రవ్వ, పప్పూనూనులనే ఎల్లప్పుడు వాడండి
విశాఖ ఫ్లోర్ మిల్సు
GRAMS: FLOUR TALKHOS OFFICE 749 MILLS 372
ఉత్తరాంధ్ర శీతారామరాజాపేట్, సూర్యాబాగ్, విశాఖపట్నం-2.

మంగళవారం 11-8-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 పైసలు

సైప్రస్‌లో పోరాటం విరమణ: దీవి అంతటా ప్రశాంత స్థితి

నికోసియాలో సమితి ప్రతినిధి ప్రకటన: టర్కీ సైన్యాలు దిగాయన్న వార్తలు ఖండన

మన్సూరా అఖాతంలో యుద్ధనౌకల విషయమై విరుద్ధవార్తలు: టర్కీకి కృశ్చేవ్ హెచ్చరిక

నికోసియా, ఆగస్టు : 10

సైప్రస్‌దీవి అంతటా ఈ ఉదయం 6-30నుంచీ ప్రశాంతంగా ఉన్నదని, గతరాత్రి ఎక్కడా తీవ్రమైన కాల్పులేమీ జరిగిన వార్తలేదని ఇక్కడి సమితి ప్రతినిధి ఇవాళ ప్రకటించారు.

స్వీడిష్ సైనికదళానికి చెందిన సేనాపతి నోనెస్‌వారెన్, మన్సూరా అఖాతంలోని గుర్తు తెలియని నౌక ఏదో ప్రవేశించినట్లు వచ్చిన సమాచారం గురించి దర్యాప్తుచేయడానికి వెళ్లారని, అయితే అదేదో చిన్న నౌక అని, అందులోనుంచీ ఏమీ దింపలేదని తెలియవచ్చిందని ఈ ప్రతినిధి చెప్పారు.

మన్సూరా అఖాతంలోకి నాలుగు టర్కీయుద్ధనౌకలు వచ్చాయని సైప్రస్‌ప్రభుత్వప్రతినిధిలర్ధరాత్రిచేసిన ప్రకటనపై ఏమి చెబుతారవగా ఆయన చెప్పలేదు.

టర్కీ సైప్రస్‌లో టర్కీ సైన్యాలు దిగినట్లు వెలువడిన వార్తలు సరికాదని, అయితే సైప్రస్ తీర సముద్రజలాలలో టర్కీ నౌకలు ప్రవేశించాయని ఇక్కడి సైప్రస్ రిపబ్లిక్‌కు ప్రమాద [illegible] ప్రభుత్వంలో [illegible] పత్రికలో వెల్లడించారు.

సైప్రస్‌లో టర్కీ సైన్యాలు దిగినామన్న వార్తలు అందిన వెంటనే అంతరాయం గత రాత్రి భద్రతామండలిలో మండలి తిరిగి సమావేశం కావాలని తన అభ్యర్థనను సైప్రస్ ఉప సంధానకర్త ప్రకటించుకున్నది.

అయితే అంతకుముందు వచ్చిన వార్తలను బట్టి మాన్‌సేరా అఖాతంలో నాలుగు టర్కీ యుద్ధనౌకలు వున్నాయని, అందులో రెండు నౌకలలోని టర్కీసైన్యాలు సైప్రస్‌లో దిగాయని, సైప్రస్‌లోను టర్కిష్-సైప్రియట్ గ్రామం కొక్కినామీదకు పోతున్నాయని తెలియవచ్చింది.

ఈలోగా రష్యా టర్కీకి సైప్రస్ పై సైనికచర్యలను ఆపవలసిందిగా ఒక సందేశాన్ని అందజేసింది. శ్రీ కృశ్చేవ్ ఈ సందేశాన్ని పంపించారు.

సైప్రస్ అధ్యక్షునికి గూడా శ్రీ కృశ్చేవ్ ఒక సందేశాన్ని పంపించారు. అందులో సైప్రస్ రిపబ్లిక్‌ను రష్యా బలపరుస్తుందని, ఆ రిపబ్లిక్‌కు అండగా వుంటుందని శ్రీ కృశ్చేవ్, సైప్రస్ అధ్యక్షుడు శ్రీ మకారియోస్‌కు హామీ ఇచ్చారు.

తొలి వార్తలు

కొక్కినా గ్రామంలో గ్రీక్. టర్కిష్ సైప్రట్ల మధ్య ఘోరమైన పోరాటం జరుగుతున్నట్లు అంతకు ముందు సమితి ప్రతినిధి ఒకరు అన్నారు. ఆ ప్రాంతంలో ఉభయ వర్గాలమధ్య పోరాటాలు మూడు రోజులుగా జరుగుతున్నాయి. టర్కిష్ సైప్రట్‌లు ఆ జిల్లాలోని తమ తక్కిన గ్రామాలన్నిటినీ కోల్పోయారు.

సైప్రస్‌పై విమానాల మీదనుంచి బాంబులు వేయటం, సైనికులన్ని వివియోగించటం అప్పటికప్పుడు సంభవించిందని భద్రతామండలి విజ్ఞప్తిచేసినా, మరొక కొత్త దురాక్రమణ చర్యద్వారా టర్కీ దానిని నిర్లక్ష్యం చేస్తున్నదని ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

మన్సూరా అఖాతంలో నాలుగు టర్కీనౌకలున్నవనే దానిని సమితి ప్రతినిధి ధృవపరచలేక పోయారు. సమితి సేనాని ఒకరు ఆదివారం దర్యాప్తు చేసేందుకు ఆ ప్రాంతానికి వెళ్ళారని చెప్పారు.

ఉత్తర సైప్రస్‌లోని టిల్లిరియా ప్రాంతంపై టర్కీ విమానాలు, ఒక విధ్వంసక నౌక సమష్టిగా దాడిచేసినట్లు కూడా ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

టర్కీ విమానాలు నిన్నజరిపిన దాడులలో 33 మంది పౌరులు, నారరసీ 230 మంది గాయపడ్డారనీ ఇప్పటికి తేలిందని అధికారిక రీత్యా ప్రకటించారు.

ఈ దాడులవల్ల గ్రామాలకు గ్రామాలు దగ్ధమవటమేగాక పోయాయనీ, ఇక అది దేశపటాలలోనే గాని, భూమిమీద లేదనీ ఇది అనాగరక చర్య అనీ, నాగరికతకు సిగ్గుచేటు అనీ సైప్రస్ అధికారులు పేర్కొన్నారు.

టర్కీ నాపామ్ (మంటలు) బాంబులను వేసిందనే విషయమై సమితి ప్రతినిధి నోరిని అడుగగా, చిచ్చుబాంబులను వేసినట్లుమాత్రం చెప్పగలమన్నారు. అంకారా ప్రకటించినట్లు ఈ ఉదయం బయలుదేరవలసింది. కాని హఠాత్తుగా రాత్రే బయలుదేరినందున ఈ పొగాన్నికి ఆస్కారం ఏర్పడింది.

కొక్కినాలోని బర్కిష్ సైప్రట్లపై గ్రీకు సైప్రట్ల ముట్టడులు ఆగకపోతే, సైప్రస్‌లై జెట్ విమానదాడులు కొనసాగించటానికి టర్కీ ప్రభుత్వం నిశ్చయించినట్లు అంకారాలో సమాచార మంత్రి గోసన్ ప్రకటించారు.

గోసన్ ఈ ప్రకటన చేయటానికి ముందు నిన్న మధ్యాహ్నం మంత్రిమండలి 3½ గంటలసేపు సమావేశమైంది.

సైప్రస్‌పై నిన్నటి దాడులలో పాల్గొన్న 64 జెట్‌విమానాలూ 'క్షేమంగా' తిరిగి వచ్చినవని టర్కీ రక్షణశాఖ ప్రకటించింది, విగఫ్ అల్పకయాలలోని సైప్రస్ సైనిక స్థావరాలూ, రోడ్లూ రాకెట్లతో ధ్వంసం చేయబడినవనీ, మొన్న గ్రీకు పెట్రోలుబోటు ఒకటీ రెండు ఇతరచోట్ల మరి రెండునౌకలు నౌకలూ ముంచివేయబడినవనీ, ఇంకా మూడు చోట్ల దెబ్బతిన్నవనీ ఈ ప్రకటనలో వుంది గ్రీకు సైన్యపక్షం 30 మంది మృతిచెందారనీ, 70 మంది గాయపడ్డారనీ కూడా ఇందులో వుంది.

టర్కీ అంతటా సైనిక సన్నద్ధత వున్నట్లుగా కనిపిస్తుంది, గ్రీసురేవులలోనూ, ప్రాదేశిక జలాలలోనూ వున్న టర్కీ నౌకలన్నీ వెంటనే ఇనతరిక్షిరావాలని ఉత్తరువులు వెళ్లాయి.

నిన్న మధ్యాహ్నపు మంత్రిమండలి సమావేశానికి అమెరికా రాయబారి రేమాండ్‌హేర్ కూడా ఒకగంటసేపు హాజరైనారు.

టర్కీ విమానాలు దాడులలో బాంబులు, రాకెట్లు, చిచ్చుబాంబులు, మరణపాకులు ప్రయోగించినవనీ, లక్ష్యాలు మంటల పాలయినవనీ అంకారాలో అధికార రీత్యా ప్రకటించారు.

గ్రీసు నిగ్రహం

సైప్రస్‌లో యుద్ధం ఆగిపోయినా టర్కీ విమానదాడులు జరుగుతున్నవనీ, ఇది తాము సహించలేని దురాక్రమణచర్యఅనీ నిన్న గ్రీసు ప్రధాని జాపా సపాంద్రియోస్ ఫ్రెంచ్‌లోని అమెరికా ప్రతినిధి తెలియచేశారు.

దానికిముందు శ్రీ సపాంద్రియోస్, రాజు కాన్‌స్టాంటైన్‌ను కల్సుకొని మాట్లాడారు.

గ్రీసు విదేశాంగమంత్రి కోస్టోపౌలోస్ నిన్న మధ్యాహ్నం నికోసియానుంచి హడావిడిగా వచ్చిన జనరల్ గ్రీవ్‌స్ ప్రతినిధితో మాట్లాడారు. ఆటుతర్వాత టర్కీ రాయబారిని పిలిపించి మాట్లాడారు. ప్రకటన ఏమీ జరగలేదు.

గ్రీసుప్రభుత్వం జనరల్ గ్రీవ్‌సనే ఆహ్వానించిందనీ, కాని తమకు వీలులేనందున ఆయన వేరొకరిని పంపారని తెలిసింది.

గ్రీటీ రక్షణమంత్రి గారూపాలియాస్, సైప్రస్ నివాసులే గ్రీసుసేనలు ప్రస్తుతం ఏమీ చేయరాదనీ, టర్కీ దాడులు కొనసాగస్తే తప్ప అని రంగంలోకి దిగరాదనీ నిశ్చయించినట్లు తెలిసింది. నిన్న ఉదయం సైనికాధికారులతో చర్చించినదిగట ఆ నిర్ణయం చేశారట.

నిన్న గ్రీసు విమానాలు కొన్ని 'పూరికే బలం చూపించేందుకు' సైప్రస్‌మీద ఎగిరాయని విదేశాంగమంత్రి రాత్రి వెల్లడించారు.

ఈ దాడులలో 64 జెట్ విమానాలు పాల్గొనే వుండవచ్చునని కూడా అన్నారు.

మకారియోస్ బెదిరింపు

సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్, టర్కీ విమానాల దాడులు వెంటనే ఆగిపోకపోతే టర్కిష్ సైప్రట్ గ్రామాల్నిటినీ సైప్రస్ కమాండోలు ముట్టడిస్తాయని బెదిరించారు. ఇందుకు గడువు కూడా పెట్టి, ఈ సంగతిని ఇక్కడి అమెరికా రాయబారిద్వారా అమెరికా ప్రభుత్వానికి తెలియజేశారు. గడువు స్థానిక కాలమానం ప్రకారం మొదట మధ్యాహ్నం 3-30 తర్వాత దానిని సాయంత్రం 6 గంటలకు పెంచారు.

ఈ సంగతి విన్నంతనే అమెరికా అధ్యక్షుడు జాన్సన్ నిగ్రహం చూపవలసిందని మకారియోస్‌కూ, గ్రీసు, టర్కీ ప్రభుత్వాలకు కూడా సత్వర సందేశాలు పంపారు ఈ సందేశాలలో ఇంకేమేమి వున్నవో తెలియలేదు.

అమెరికా విదేశాంగ సహాయమంత్రి, సైప్రస్ విధాన నిర్ణేతలయిన జార్జిబాల్ రాతిఅంతా తమ కార్యాలయంలోనే గడపారు. టెల్లవారేసరికి విదేశాంగమంత్రి రస్క్ వచ్చి ఆయనతో చేరారు. విదేశాంగశాఖ బ్రిటిష్ ప్రభుత్వంతో నిరంతర సంబంధం పెట్టుకొని వున్నట్లు అధికారులు చెప్పారు. వాటాశాఖ్యసమితుల సమావేశ సరళబడ వచ్చునని కూడా వారుచెప్పారు.

అన్యదేశాల సహాయానికై సైప్రస్ అభ్యర్థి

సైప్రస్ ప్రభుత్వం: టర్కీ దండయాత్ర ప్రమాదంద్రష్ట్యా అన్యదేశాలసహాయం అభ్యర్థించినట్లు అధ్యక్షుడు మకారియోస్‌కార్యాలయ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. ఏయే దేశాలను కోరాలని అడుగగా ఆయన చెప్పలేదు. దీనికి ముందు రష్యా, ఈజిప్టు, సిరియాల రాయబారులు అధ్యక్షుణ్ణి కలుసుకొని వున్నారు. ఆ తర్వాత మంత్రిమండలి సమావేశం జరిగింది. వైద్యసహాయంకోసం సైప్రస్ చాలా దేశాలకూ, అంతర్జాతీయ సంస్థలకూ విజ్ఞప్తి చేసింది.

రష్యా జోక్యం కోరుతున్నారా?

అధ్యక్షుడు మకారియోస్ రష్యా సైనిక జోక్యాన్ని కోరనున్నట్లు అమెరికా ప్రభుత్వానికి అధికారరీత్యా 'తెలుపబడి'నట్లు వాషింగ్టన్‌లో అధికారులు అన్నారు. అయితే అటు పైన రష్యా ఏమి సమాధానం చెప్పాలో, అసలు నిజంగా మకారియోస్ ఆ అభ్యర్థన చేశాడా, లేదా మళ్ళీ ఏమీ తెలియలేదన్నారు. ఏమైనా, ఈపరిస్థితిలో బయటివారి జోక్యం చాలా ప్రమాదకరమైనదని అమెరికా అన్ని వర్గాలవారికీ స్పష్టం చేసినట్లు అధికారులు అన్నారు. ఇది అట్లా వుండగా, నిన్న పడగొట్టబడిన ఒకటర్కీ విమానం నాలాలూ 112-వ ఫైటర్ స్క్వాడ్రన్‌కు చెందినదని బయటపడింది.

అమెరికా నౌకాబలం కదలిక

అమెరికా 6 వ నౌకా దళానికి చెందిన కొన్ని నౌకలు ఎఫ్.డి. రూజ్వెల్ట్‌అనే విమాన వాహకనౌక నాయకత్వాన రాత్రి సేపీల్స్‌నుంచి బయలుదేరాయి. వీళ్ళదిని వెళ్తున్నదీ తెలియలేదు. సైప్రస్ సమీపదేశమని భావించబడుతున్నది.

ఈ బృందంలో రాకెట్లు, ప్రయోగించే నౌక ఒకటీ, నిర్ధ్వంసక నౌకలు నాలుగూ వున్నాయి. ఇవి లోడ ఏర్పాటు ప్రకారం [illegible]



దేశంలో ఆహారసమస్య విషయం చర్చించడానికి ప్రధానమంత్రి లాల్‌బహదూర్‌శాస్త్రి మొన్న 7 వ తేదీన వివిధ ప్రతిపక్ష నాయకుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ చిత్రంలో ప్రధానమంత్రి శాస్త్రి, ఆహారశాఖమంత్రి సుబ్రహ్మణ్యం. ఎ. కె. గోపాలన్, ఎస్. ఎం. ఘోష్ దీనదయాల్ ఉపాధ్యాయ, దయాభాయ్‌పటేల్ బాజపాయ్, భూపేష్‌గుప్తా ఉన్నారు.

బీహారులో వరదలు

15 లక్షలమంది నిరాశ్రయులు

పాట్నా, ఆగస్టు 9: ఉత్తర బీహారులోని బగ్‌మతి, కోసి, గండక్, మహానంద, నదుల వరదలమూలంగా ఐదు జిల్లాలలోని 160 చ. మై: ప్రాంతంలో గల సుమారు 1500 గ్రామాలు జలమయమైనవి. దాదాపు 15 లక్షలమంది కష్టనష్టాలకు గురియైనారు. ఒక్క దర్భాంగా జిల్లాలోనే 700 గ్రామాలలో వరదనీరు ప్రవేశించింది:

అనేక ప్రాంతాలలో పాలాలు నీటమునిగాయి. బగ్‌మతి వరదలవల్ల రెండుచోట్ల గట్లకు గండ్లుపడ్డాయి. జనం ఇండ్లు ఖాళీచేశారు. పెద్దరుకు రల పై ఎత్తున తడికలువేసి కాలక్షేపం చేస్తున్నారు. బోలెడుచోట్ల పాములు, తేళ్లు, బయటపడ్డాయి. కొందరు పాము కాట్లకు చనిపోయారు. ఒక ఏనుగు వత్తా లేకుండా కొట్టుకుపోయింది. దర్భాంగాలో హరి సరాయి వట్టడాలను కాపాడే గట్లను కోసివేయడానికి బగ్‌మతినది వరదనీరు ఉధృతంగా విజృంభిస్తున్నది. సమస్తిపూర్‌కు గండకినది గట్లకు పడిన గండ్లవల్ల నిర్మాణం ప్రమాదం ఇప్పుడు తప్పిపోయింది కుంద్రాజిల్లా మేజిస్ట్రేటు ప్రకటించారు.

సైప్రస్‌లో పోరు విరమణకు భద్రతామండలి ఉత్తర్వు

బ్రిటన్-అమెరికాల తీర్మానానికి ఆమోదం: రష్యా, చకోస్లోవాకియాల తాటస్థ్యం

ఐక్యరాజ్యసమితి, ఆగస్టు 9: సైప్రస్‌లో "అన్ని పక్షాలవారు" వెంటనే పోరు విరమించాలని భద్రతామండలి నేడు ఉత్తర్వు జారీ చేసింది.

బ్రిటన్-అమెరికాలు సమిష్టిగా సమర్పించిన ఒక తీర్మానానికి అనుకూలంగా తొమ్మిదుగురు సభ్యులు ఓటుచేసిన మీదట, రష్యా, చకోస్లావాకియాలు ఎటూ ఓటు లేయలేదు.

సైప్రస్ ప్రతినిధి శ్రీ రోసిడెస్ మండలికి తెలియజేశారు. "ఇది నిరోధక చర్యమాత్రమే అవుతే, యుద్ధమని దేనిని అంటారు?" అని ఆయన ప్రశ్నించారు.

ఉత్తర వియత్నాంపై అమెరికా, టోన్‌కిన్ పింధుశాఖలో తీసుకున్న "ప్రతీకార" చర్యనుచూచి, టర్కీ ధైర్యం తెచ్చుకొని, సైప్రస్‌లో ఈ చర్యకు పూనుకొని ఉండవచ్చునని మండలి సమావేశాలు తాత్కాలికంగా నిల్చిపోయిన మీదట దౌత్య పరిశీలకులు పేర్కొన్నారు. అమెరికా విమానాలు ఉత్తర వియత్నాంలో దాడిచేసినప్పుడు అంకారానుంచి వెలువడిన వ్యాఖ్యను ఈ సందర్భంలో వీరు జ్ఞాపకం చేస్తున్నారు. సైప్రస్‌లో టర్కీనే ఏచర్య తీసుకొనకుండా నిరోధిస్తున్నదో, ఆచర్యనే అమెరికా ఉత్తర వియత్నాంలో తాను తీసుకున్నదని అంకారా వ్యాఖ్యానించింది.

అంగ్లో-అమెరికన్ తీర్మానాన్ని ప్రవేశపెట్టిన అమెరికా ప్రతినిధి శ్రీ అడ్లయ్ స్టీవెన్‌సన్ యీ అక్టోబరులను ఎదుర్కోగలిగేదుకు ఆ తీర్మానాన్ని మూడుసార్లు సవరించారు.

ఈ తీర్మానం టర్కీ కొనసాగిస్తున్న దురాక్రమణ చర్యను, సైప్రస్ ప్రభుత్వం సైప్రస్‌లో తీసుకుంటున్న చర్యలను ఒకే త్రాసులో పెట్టి తూచుతున్నదనీ, ఇదిసమితి నిబంధనావళికి విరుద్ధమనీ సోవియట్ ప్రతినిధి శ్రీ ప్లాటన్‌మొరాస్, చకోస్లావాకియా ప్రతినిధి శ్రీ జె. హజెక్ వాదించారు.

సైప్రస్ ప్రతినిధి శ్రీ రోసిడెస్ మండలికి తెలియజేశారు. "ఇది నిరోధక చర్యమాత్రమే అవుతే, యుద్ధమని దేనిని అంటారు?" అని ఆయన ప్రశ్నించారు.

ఉత్తర వియత్నాంపై అమెరికా, టోన్‌కిన్ పింధుశాఖలో తీసుకున్న "ప్రతీకార" చర్యనుచూచి, టర్కీ ధైర్యం తెచ్చుకొని, సైప్రస్‌లో ఈ చర్యకు పూనుకొని ఉండవచ్చునని మండలి సమావేశాలు తాత్కాలికంగా నిల్చిపోయిన మీదట దౌత్య పరిశీలకులు పేర్కొన్నారు. అమెరికా విమానాలు ఉత్తర వియత్నాంలో దాడిచేసినప్పుడు అంకారానుంచి వెలువడిన వ్యాఖ్యను ఈ సందర్భంలో వీరు జ్ఞాపకం చేస్తున్నారు. సైప్రస్‌లో టర్కీనే ఏచర్య తీసుకొనకుండా నిరోధిస్తున్నదో, ఆచర్యనే అమెరికా ఉత్తర వియత్నాంలో తాను తీసుకున్నదని అంకారా వ్యాఖ్యానించింది.

అంగ్లో-అమెరికన్ తీర్మానాన్ని ప్రవేశపెట్టిన అమెరికా ప్రతినిధి శ్రీ అడ్లయ్ స్టీవెన్‌సన్ యీ అక్టోబరులను ఎదుర్కోగలిగేదుకు ఆ తీర్మానాన్ని మూడుసార్లు సవరించారు.

ఈ తీర్మానం టర్కీ కొనసాగిస్తున్న దురాక్రమణ చర్యను, సైప్రస్ ప్రభుత్వం సైప్రస్‌లో తీసుకుంటున్న చర్యలను ఒకే త్రాసులో పెట్టి తూచుతున్నదనీ, ఇదిసమితి నిబంధనావళికి విరుద్ధమనీ సోవియట్ ప్రతినిధి శ్రీ ప్లాటన్‌మొరాస్, చకోస్లావాకియా ప్రతినిధి శ్రీ జె. హజెక్ వాదించారు.



పి.సి.సి. అధ్యక్షుడుగా శ్రీ తిమ్మారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 10: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులుగా శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ఇవ్వాళ సాయంత్రం ప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఉపాధ్యక్షులు శ్రీ వి. బి రాజు అధ్యక్షత వహించారు.

రష్యా ఆహ్వానానికి రాష్ట్రపతి ఆమోదం

మాస్కో, ఆగస్టు 10: రష్యాలో పర్యటించవలసిందిగా కోరుతూ సోవియట్ ప్రభుత్వం పంపిన ఆహ్వానాన్ని రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ ఆమోదించారని, సెప్టెంబరు మొదటివారంలో ఆయన రష్యాకు వస్తారని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

ఆహారవస్తువుల అంగడ్లు: బలరామిరెడ్డి సందర్శన

ప్రభుత్వ ఏర్పాట్లు సక్రమంగా పని చేస్తున్నదీ లేనిదీ పరిశీలన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 9: ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయో, లేనో సరియైన ధరలకు ప్రజలకు సరుకు అందుతున్నదో లేదో చూడటానికి తాము రేపు మళ్ళీ కొన్ని దుకాణాలు చూడదలచామని ఆహార మంత్రి శ్రీ వి. బలరామిరెడ్డి యివ్వాళ 'ఆంధ్రపత్రిక' ప్రతినిధికి చెప్పారు.

నిన్న తాము నగరపాలక సంఘాధ్యక్షులు శ్రీ ఎం, ఆర్. శ్యామారావు, నగర కాంగ్రెసు సంఘ అధ్యక్షులు శ్రీ ఎర్రం సత్యనారాయణ ప్రభృతులతో వెళ్లి ఉస్మాన్ గంజ్‌లోను, ఇతరప్రాంతాల పరిస్థితి కొంతవరకు తెలుసుకున్నామని శ్రీ బలరామిరెడ్డి అన్నారు.

ఒకచోట గోధుమపిండి దొరకక ప్రజలు ఇబ్బంది పడుతూఉండగా ప్రక్కనే మిల్లులో ఉన్న ఇరవై బస్తాలపిండి ప్రజలకు మంత్రి యిప్పించారు. మంత్రిరాకచూసి ఉస్మాన్ గంజ్‌లో బోర్డుపెట్టి వర్తకులు ధరలు రాయడం మొదలుపెట్టారు. నన్నబియ్యాలు బాగానే నిల్వలు ఉన్నాయని, ముడిబియ్యం రావలసి ఉన్నదని వర్తకులు చెప్పారు.

టోకువర్తకుల సంఘంవారు పదివేల సంచుల గోధుమను ప్రజలకు సరఫరాచేయడానికి సిద్ధంగా ఉన్నారని అసంఘ ప్రతినిధి ఒకరు పత్రికా విలేకరులకు చెప్పారు. జంటనగరాలకు యిప్పుడు 37,000 క్వింటాళ్ల గోధుమ నెలకు అవసరమై ఉన్నది. ఇందులో రగమైనా బజారులోకి రాకుండా ఉన్నదున ప్రజలు బాధపడుతున్నారు. ఈ ఇబ్బందుల్నీ చూసి బియ్యం, గోధుమ, సంచదారు. గోధుమపిండి ఒకేచోట దొరికేట్లు ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి చెప్పారు.

తక్కువరాబడివర్గాల గృహనిర్మాణ పథకాలు

వచ్చే ప్రణాళికలో ప్రాధాన్యత యివ్వాలని పురపాలకసంఘాలకు హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) విజయవాడ, ఆగస్టు 10:

చతుర్థ పంచవర్ష ప్రణాళికలో తక్కువ రాబడివర్గం గృహనిర్మాణ పథకానికి మొట్టమొదటి ప్రాధాన్యత నివ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని పురపాలక సంఘాలను హెచ్చరించింది. మొదటి మూడు ప్రణాళికల్లో పురపాలక సంఘాలవారు తమకున్న భర్యలు ఈ సమస్యను కొంచెమైనా స్వీకరించలేక పోయాయని ప్రభుత్వం ఉద్ఘాటించింది.

ఈ పథకాలను తమ స్వంత ఉద్యోగులకు మట్టుకు మాత్రమే పరిమితం చేయరాదని, ప్రజలలోని దిగువ వర్గాలవన్నిటినీ సరిసమానంగా సానుభూతితో చూడాలని ప్రభుత్వం సూచించింది.

పట్టణ ప్రాంతాలలో ప్రమాణంలోను, పరిమాణంలోను గృహనిర్మాణ స్థితిగతులను మెరుగుపరచటానికి చాలినన్ని చర్యలను తీసుకొనకపోతే అక్కడ జనాభా సత్వర పెరుగుదల గ్రామీణ ప్రాంతాలనుండి వలసవస్తున్న సంఖ్య హెచ్చుటంవల్ల ప్రజల జీవన స్థితిగతులు క్షీణిస్తాయని ప్రభుత్వం పురపాలక సంఘాలకు హెచ్చరికచేసింది.

కళ్ళ స్థలాలకు ప్రస్తుతంఉన్న విపరీతమైన ధరలను లగ్గించే ఉద్దేశంతో పురపాలక సంఘాలు భూమిని సేకరించుకునే పథకాలు, నగర ప్రణాళిక, అభివృద్ధి పథకాలు (కింద భూములను సంపాదించాలని ప్రభుత్వం సూచించింది. ఈ పథకం (కింద పురపాలకసంఘాలు నీటి సరఫరా, మురికినీటి పారుదల, విద్యుత్ సరఫరా మున్నగు సౌకర్యాలతో స్థలాలను అభివృద్ధి పరచి వాటిని ప్రజలకు అమ్ముతాయి. మూడు ప్రణాళికల వ్యవధుల్లో దాదాపు ఒక్క పురపాలక సంఘంకూడా ఈ పథకాన్ని నిర్వర్తించలేదు. చతుర్థ ప్రణాళికలో ఈ పథకం నిర్వహణకు అధిక ప్రాధాన్యతనివ్వాలని ప్రభుత్వం కోరింది.

పట్టణాభివృద్ధి పథకాం నిర్వహణలో దేశంలో అగ్రస్థానం వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చతుర్థ ప్రణాళికలో రు 45 కోట్లు కేటాయించింది. ఈ నిధులను బాగా ఉపయోగించుకోవాలని ప్రభుత్వం కోరింది.

పురపాలక ప్రాంతాలలో బృహత్పథకం యొక్క అవసరతను గుర్తించబుతూ ప్రభుత్వం కొన్నిపట్టణాలలో నీటిసరఫరా గొట్టాలు మున్నగువాటిని వేసేసంతంగా ఆలోచించకుండా రోడ్లను వేయటం, నీటి సరఫరాగొట్టాలు మున్నగువాటిని వేయనవసిచ్చినప్పుడు బాగా ఉన్నరోడ్లను అవేచోట్ల దొలిచివేయటం జరుగుతున్నదని పేర్కొన్నది. ఈ పథకాలన్నిటినీ ఒక సమన్వయి పద్ధతిలోనిర్వహిస్తే మళ్ళీరోడ్లను వేయటాని యీ నిరర్థకమైన ఖర్చు తగ్గుతుందని ప్రభుత్వం సూచించింది.

ఏ కారణంవలనైనా కేంద్రప్రభుత్వం ఆర్థిక సహాయం చేయకపోయినప్పటికీ, బృహత్పథకాల రచనకు చతుర్థప్రణాళికలో అవసరమైన నిధులు యివ్వాలని ప్రభుత్వం ఆ దేశించింది.

వచ్చేప్రణాళికలో రాష్ట్రంలో నుంచినిటి సరఫరా సౌకర్యాలను కల్పించవలసిందిగా ప్రభుత్వం పురపాలక సంఘాలను ఆదేశించింది.

భూగర్భ మురుగునీటిపారుదల పథకాలను గూర్చి ప్రస్తావిస్తూ ప్రభుత్వం ఆంధ్రప్రాంతంలో అయిదు పురపాలక పట్టణాలలో ఈ పథకాలు నిర్వహింప బడుతున్నాయని తెల్పింది. వాటిలో రెండు, ఏలూరు విజయవాడని తృతీయ ప్రణాళిక ఆఖరుకు పనిచేయటం ప్రారంభమవుతుంది.

మురికివాడల నిర్మూలన విషయంలో ప్రభుత్వం మొదటగా పేలున్న మురికివాడల నిర్మూలనకు పూనుకోవాలని ఉత్తర్వు చేసింది.

కొన్నిచోట్ల అనేక ప్రయివేటు బజార్లు ప్రజారోగ్య ప్రమాణాలకి అనుగుణంగా ఉండటంలేదని, అవసరమైతే ప్రతిపురపాలక సంఘం అట్టిప్రయివేటు బజార్లను తాను స్వాధీనం చేసుకుని నిర్మిష్టమైన ఆరోగ్య పద్ధతుల కనుగుణంగా వాటిని నుంచాలని ప్రభుత్వం సూచించింది.

ఆధునికమైన సినిమాహాళ్ళు, నాటకమందిరాలు, వాణ్యం, లలితకళా వాణిజ్యసరుకులు విక్రయించుకునే సిద్ధంగులు, ప్రయాణికుల విశ్రాంతి బంగాలాలు మున్నగు లాభదాయకమైన నిర్మాణాలకు పూనుకుని వీటి ఆదాయాలను పెంచుకోవాలని ప్రభుత్వం పురపాలక సంఘాలకు సూచనచేసింది.

టోంకిన్ సింధుశాఖ సంఘటనలు

భద్రతామండలి ఆహ్వానం: హోనాయ్ తిరస్కృతి

హోనాయ్, ఆగస్టు 9: టోంకిన్ సింధుశాఖ ఉదంతాన్ని గూర్చి పరిశీలించే అధికారం భద్రతామండలికి లేదని ఉత్తర వియత్నాం ప్రభుత్వం నేడు ప్రకటించింది.

అంతేగాక మండలి చర్చలలో పాల్గొనవలసిందిగా సమితినుంచి వచ్చిన ఆహ్వానాన్నిగూడా ఉత్తర వియత్నాం ప్రభుత్వం తిరస్కరించింది.

OVERSEER COURSE
ఆంధ్రప్రభుత్వం 1965, మేనెలలో జరుపువరీక్షలకుS.S.L.C. లకు శిక్షణ యివ్వబడును.
Prospectus : 50 Np.
SRINIVASA INSTITUTE OF ENgg
374, తిలక్ రోడ్డు, తిరుపతి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు
ఎగువసీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టు
టెండరు పాడిగింపు నోటీసు

పని పేరు : ఎగువ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ పథకమునకు 2 వెం॥ లు వెల్డెడ్ స్టీల్ పెన్‌స్టాక్స్ యొక్క ఫాబ్రికేషను మరియు ఎరక్షను పనులు.

స్పెసిఫికేషను: C. 130/U. S. 44/64

ఎగువ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ పథకమునకు 2 వెల్డెడ్ స్టీల్ పెన్‌స్టాక్స్ యొక్క ఫాబ్రికేషను మరియు ఎరక్షను" పనికి సీలు వేసిన టెండర్లు అందుకొనుటకు గడువు తేదీ 14-8-1964 మ॥ 3 గంటలనుండి 31-8-1964 మ॥ 3 గంటల వరకు పొడిగింపబడినది.

టెండర్లు 31-8-64తేది మ॥3-30 గంటలకు తెరువబడును.

కె. వి. శ్రీనివాసరావు,
చీఫ్ ఇంజనీర్ (సివిల్)
ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు

ఫోన్ నెం : 32098
టెలిగ్రామ్స్ HYDRAULICS HYDERABAD

దక్షిణ రైల్వే

మీ పేరుతోనే వ్యవహరించండి!

కష్టములను కొని తెచ్చుకోవద్దు!!

మీరు రైలులో ప్రయాణము చేస్తున్నప్పుడు మీ సీటు మీ పేరులోనే రిజర్వు చేసుకొనండి. మరొకరి పేరులో రిజర్వు చేయబడిన టిక్కెట్లమీద యెప్పుడూ ప్రయాణము చేయవద్దు. అలాచేస్తే కఠినంగా శిక్షింపబడగలరు - అంటే, దాదాపు రు. 250/- వరకు జరిమానా మరియు 3 నెలల వరకు జైలు శిక్ష విధింపబడవచ్చును.

మద్రాసు-3. ॥ చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్.

హిందూపురం మునిసిపాలిటీ, టెండరు నోటీసు

హిందూపురం ఆరోగ్యశాఖ తదితర మున్సిపల్ సిబ్బందికి దుస్తులకుగాను గుడ్డలు మరియు ఆఫీసుకు ఇంగ్లీషు టైపురైటరు యీక్రింద వివరించిన మేరకు సప్లయిచేయుటకును నిర్ణయించిన డిపాజిట్టు మొత్తములు చెల్లించి సీలు వేయబడిన టెండర్లు మున్సిపల్ కమీషనరుగారి 20-8-1964 తారీకు సా॥ 4 గంటలవరకు తీసుకోబడును. అదే రోజు 4-30 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. ఇతర వివరములు మునిసిపల్ ఆఫీసునుండి పొందవచ్చును.

వరుస నెం.	సప్లయి వివరములు	టెండరు డిపాజిట్ మొత్తము
1.	సుమారు 750 మీటర్లు బిన్నీ కాకి డ్రిల్లు B 17 C 800	రు. 100/-
2.	సుమారు 650 మీటర్లు బిన్నీ కాకి మాటీ B 0401 C 500	
3.	సుమారు 50 మీటర్లు బిన్నీ తెలుపు డ్రిల్లు	
4.	40 కౌంట్లు నూలు 42" వెడల్పు 7 మీటర్లు పొడవుగల గట్టి చారలు గల దీరెలు సుమారు 86 సప్లయి చేయుటకు.	50/-
5.	జాకెటు గుడ్డ 44" వెడల్పుగల గట్టి చారలంగు గుడ్డ సుమారు సుమారు 86 మీటర్లు సప్లయి చేయుటకు.	
6.	తెల్ల దీరెలు 42" వెడల్పు 6 మీటర్లు పొడవు గల సుమారు 12 దీరెలు సప్లయి చేయుటకు.	50/-
7.	తెలుపు జాకెటు గుడ్డ 42" వెడల్పుగల తెలికల గుడ్డ సుమారు 12 మీటర్లు గుడ్డ సప్లయి చేయుటకు.	
8.	K.M.C. యింగ్లీషు స్టాండర్డు టైపు రైటరు పరికరముల పెట్టె గుడ్డ కవరు, I కీ మరియు కీ పెట్టు టాబులేటరు బేమోర్డు, 15" మరియు 26" పేపరు తీసుకోవగలిగిన టైపు రైటరు (సెగ్మెంటు డౌను సిస్టము గల) సప్లయి చేయుటకు.	25/-

మున్సిపల్ ఆఫీసు,
హిందుపురం తే 5-8-64 } (సం) కె. రామవాధం,
కమీషనరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
వర్కస్ డిపార్టుమెంటు (ప్రాజెక్టు విభాగము)
శ్రీశైలము ప్రాజెక్టు, శ్రీశైలము
టెండరు నోటీసు నెం. 7/64 - 65

ఈ దిగువ నుదహరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు K-2 ఫారములో శ్రీశైలము ప్రాజెక్టు సూపరింటెండింగు యింజనీరువారిచే శ్రీశైలము ప్రాజెక్టు కాలనీలో వారి కార్యాలయమునందు ది. 26-9-1964 సా॥ 4 గంటలవరకు తీసుకోబడును.

పని పేరు	ప్రథమ ధరావతు	టెండరు షెడ్యూలుఖరీదు	కంట్రాక్టు కాల పరిమితి
I. క్రిష్ణానది కుడివైపున పవరు హౌసు పునాదులు త్రవ్వుట	రు. 10,000/-	రు. 51/-	9 నెలలు
II. శ్రీశైలము ప్రాజెక్టు డాము పునాదులు త్రవ్వుట చైనేజి 1545' నుండి 1840'	రు. 11,550/-	రు. 51/-	9 నెలలు
III, క్రిష్ణానదికి ఎడమవైపున శ్రీశైలముడామ్‌కుస్పిల్‌వే చానలు త్రవ్వుట			
a] చైనేజి 0/1+225' నుండి 0/1+425' వరకు	రు. 15,000/-	రు. 51/-	9 నెలలు
b] చైనేజి 0/1+425 నుండి 0/2+65' వరకు	రు. 22,500/-	రు. 51/-	9 నెలలు

టెండరు ఫారములకొరకు అప్లికేషనులు సూపరింటెండింగ్ యింజనీరువారి పర్సనల్ అసిస్టెంటువారికి పంపుకొనవలయును. టెండరు ఫారముల ఖరీదు మార్కాపురములోని స్టేటు బ్యాంక్ ఆఫ్ యిండియా బ్రాంచి మీద డ్రాఫ్టుగాని, [లేక] మార్కాపురం సబ్ ట్రెజరీలో "P. W. III Other Remittances" ఖాతాకు శ్రీశైలం ప్రాజెక్టు డైటు ప్లాంకు డాము డివిజన్ ఎగ్జిక్యూటివ్ యింజనీరువారి పేర పైనుదహరించిన I మరియు II పనులకున్నూ, శ్రీశైలము ప్రాజెక్టు లెఫ్టు ప్లాంకు డాముల డివిజను ఎగ్జిక్యూటివ్ యింజనీరు వారిపేర పైనుదహరించిన III a&b పనులకున్నూ, చెల్లించి సదరు చలాను లేక బ్యాంక్ డ్రాఫ్టు ధరఖాస్తుతో పంపవలయును.

టెండరు ఫారములకొరకు అప్లికేషనులు పుచ్చుకొనుటకు ఆఖరు తేదీ. 31-8-64 మరియు టెండరు ఫారములు ఆఫీసు పనిచేయుకాలమందు ది. 7-9-64 తరువాత దొరకును.

షరా : శ్రీశైలం ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు, శ్రీశైలంవారిదగ్గర రు.50,000/- స్టాండింగ్ డిపాజిట్‌చేసిన టెండరుదారులు పైనుదహరించబడిన ప్రథమ ధరావత్తులో 2/3వ వంతు చెల్లించుటకు అనుమతింపబడుదురు.

31-7-64, సం॥ ఎ. వి. రాఘవరాజు
సూపరింటెండింగ్ యింజనీరు [యిన్-ఛార్జి]

ప్రజాశ్రేయస్సు నిస్వార్థసేవలే ప్రజాస్వామ్యసంస్థలకు పుష్టి

నగరపాలకసంఘ సభ్యులకు గవర్నరు హితవు

మద్రాసు, ఆగస్టు 10 : "స్థానికసంస్థలను ప్రజా సేవ, విజ్ఞానాభివృద్ధికి సాధనముగా చేయడము, ప్రజాశ్రేయస్సు కోసము నిస్వార్థ సేవ చేయడము ప్రజాప్రతినిధి సంస్థల లక్ష్యముగా వుండాలి. ఈ లక్ష్యాలే ప్రజాస్వామ్య సంస్థలకు పుష్టిని,విజయాన్ని ఇస్తాయి" అని నిన్న సాయంత్రము కార్పొరేషన్ సమర్పించిన సన్మానపత్రమునకు సమాధానము యిస్తూ శ్రీ జయచామరాజ్ వడియార్ చెప్పారు.

నీటి సరఫరా, ఆదాయ వనరులగూర్చిన కార్పొరేషన్ కోర్కెలు శ్రద్ధగా పరిశీలించబడుతాయని గవర్నరు హామీ ఇచ్చారు.

మేయర్ శ్రీ ఎస్. కృష్ణమూర్తి సన్మానపత్రమును చదివి బంగారం పూతపూసిన పేటికలోవుంచి గవర్నర్‌కు సమర్పించారు. మైలేడీస్ గార్డెన్‌లో జరిగిన వుత్సవమునకు స్థానిక పరిపాలనమంత్రి శ్రీ మజీద్, నగరపాలకసంఘం సభ్యులు, పుర ప్రముఖులు పలువురు హాజరయ్యారు.

గవర్నర్ ఇలా చెప్పారు : "మీరు ఇచ్చిన స్వాగతమునకు, అభినందన పత్రమునకు ఎంతయు కృతజ్ఞుడను. మద్రాస్ నగరచరిత్ర 1640 నుంచి ప్రారంభమైందని చెప్పారు. అతి పురాతనమైన – 1838 సెప్టెంబర్ 29 న ఏర్పడిన – కార్పొరేషన్ గౌరవము పొందగల్గినందుకు చాలా సంతోషముగావుంది.

నా గురించి, మా కుటుంబము, నా స్వరాష్ట్రముగూర్చి మంచిమాటలు చెప్పినందుకు కృతజ్ఞతలు పుతు నాకు ముఖ్యంగా నాకు, మహామాన్యత మీరు తెలిపిన శుభాకాంక్షలను అమూల్యమైనవిగా భావిస్తున్నాను. మీ సద్భావము, సహకారములతో మద్రాస్ ప్రజల శ్రేయస్సుకోసము నా విధి నక్రమంగా వెరవేర్చే లాగాను ఒనగలవని నాకు భగవంతుని ప్రార్థిస్తున్నాను. మా పూర్వీకులవలెనే నేనుకూడా మద్రాస్‌ను సందర్శించాను. మద్రాస్ అందమైన నగరము. కొదార్యమునకు పెట్టింది పేరు. చరిత్ర ప్రసిద్ధమైన సాంప్రదాయిక ప్రధానమైన నగరము. నేను మద్రాస్ నగరము శుచిగా కనిపిస్తుంది. ఆచారాలవల్ల ఆదరణగువున్న నగరమిది. నగరము అభివృద్ధికైనేనా కృషికి ఈ సందర్భములో కార్పొరేషన్‌ను, పౌరులను అభినందిస్తున్నాను.

పౌరులకు కావలసిన సౌకర్యాలను కల్పించాలని పడుతున్న ఆందోళనకు, ఆకాంక్షకు కార్పొరేషన్‌ను అభినందిస్తున్నాను. స్థానికసంస్థలలో క్రొత్తగా చేరిన సభ్యులు గమనించవలసి వుంటుందని జాన్‌స్టువర్టుమిల్లు చెప్పారు, స్థానిక వ్యవహారాలను సమర్థవంతముగా ఎల్లా నిర్వహించాలి, ఆ వ్యవహారాలు ప్రజాసేవకు ఎజ్ఞానాభివృద్ధికి దోహదముగా వుండేటట్లు చేయడం ఎల్లా అనేది ఇందులో ఒకటి. ప్రపంచములో భౌతికవిషయాలుమారితే మారవచ్చు. కాని ప్రాతినిధిక విషయాలు మారవు. నాయకత్వము, ప్రజాసేవకు స్థానిక సంస్థలు శిక్షణాకేంద్రాలుగా వుంటున్నాయి. ప్రజా నాయకులు అనేకమంది జీవితచరిత్రలలో పౌరవ్యవహారాలలో వారు వహించినపాత్ర ప్రముఖముగా కనిపిస్తుంది. ఈ విషయంలో మద్రాస్‌కు ప్రత్యేక మినహాయింపు ఏమీ లేదు. ప్రజాసంక్షేమంగూర్చి నిస్వార్థసేవ చేయాలనేది తెండవ అంశము. ఈ లక్ష్యాలే ప్రాతినిధిక ప్రజాస్వామ్య సంస్థలకు పుష్టినిని, విజయాన్ని చేకూరుస్తాయి.

పౌరుల ఆరోగ్యము, పంచేసుములతో మునిసిపలు వ్యవహారాల నిర్వహణకు, ప్రత్యక్షము, సన్నిహితమైన సంబంధము వున్నది ఈ నాడు దేశానికి కనిపించి ప్రజలలో అన్నివర్గాలకు ఆరోగ్యకరము, పరిపూర్ణమైన జీవనము. ముందంజగా ఆదర్శముగా వ్యవహరించి స్థానికసంస్థలు మార్గదర్శకముగా వుండాలి. పౌరవ్యవహారాలలో ఆసక్తి చూపించి అధికారులలో సర్వవిధాల వహరించవలసినదిగా పౌరులందరికీ ఈ సందర్భమున విజ్ఞప్తి చేయదలచుకున్నాను. ప్రజా ప్రతినిధులలో నిజాయితీ లోపము. అధికార వ్యామోహము ఎంత అనర్థమో పౌరులలో నిమ్నత, నిర్లక్ష్యముగూడా అంత అనర్థదాయకమే అవుతుంది,

జనాభా పెరుగుదల, పరిపాలనా వికేంద్రీకరణ, అర్థికాభివృద్ధి కోసము జాతీయస్థాయిలో ప్రణాళికబద్ధంగా కార్యక్రమాల అమలు ఫలితముగా స్థానికసంస్థల సమస్యలు అధికమవుతున్నాయి, పరిశ్రమలు వృద్ధిఅవుతున్న కొద్ది పట్టణప్రాంతాలకు ప్రాధాన్యము ఎక్కువ అవుతోంది. స్వాగతప్రసంగములో నీటి సరఫరా, ఆదాయవనరుల అభివృద్ధిగూర్చి ప్రస్తావించారు. ఈ విషయాలను మద్రాసు ప్రభుత్వానికి తెలియజేస్తాను. మీ కోర్కెలు తగినంత జాగ్రత్తగా పరిశీలించబడతాయి మీ స్వాగతమునకు మరొకమారు కృతజ్ఞత తెలిపి మద్రాస్ కార్పొరేషన్ విజయసంపదను, సౌభాగ్యవంతము గాగలదని ఆశిస్తున్నాను."

"మద్రాస్, పాశ్చాత్యదేశాలలోకల్లా ప్రాచీన మైన కార్పొరేషన్ అని ఇది ప్రాముఖ్యతనిచ్చి, విజ్ఞానానికి, సంస్కృతికి ప్రసిద్ధికెక్కిన నగరమిది, నగర పౌరజన సౌందర్యాన్ని ఏ బెట్టి పౌరులకు ఇతోధికముగా సౌకర్యాలు కల్పించుటకు కార్పొరేషన్ కృషిచేస్తున్నదని ప్రారంభంలో సన్మానపత్రము సమర్పిస్తూ మేయరు శ్రీ కృష్ణమూర్తి చెప్పారు.

"కార్పొరేషన్ పౌరసౌకర్యాలను అభివృద్ధి చేయడానికి అనేక పథకాలను అమలుజరుపవలసింది. ఇందుకు ధనంకావాలి. టర్మినల్ టాక్సులాంటివి ఏది వేయడము వీలుగా దేశంలోని కార్పొరేషన్‌లకు ఒకేపద్ధతి శాసనము వుండాలని కోరుతున్నాము, ఈ పలుకుబడి వినియోగించి ఈ కోర్కె నెరవేర్చుట చేయుదురని ఆశిస్తున్నాను.

నగరము ఎదుర్కొంటున్న సమస్యలలో కల్లా ప్రధానమైన నది అభివృద్ధి అవసరాన్ని నదీ తాగేందుకు నీటిసరఫరా, కాలేరి, కృష్ణా, గోదావరి నదులనుండి నీటిని నగరానికి తెచ్చే విషయంలో రాష్ట్రప్రభుత్వాన్ని, కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము. మా ఈ కోర్కెకు మీ సానుభూతి, రుద్దతు లభించగలదని ఆశిస్తున్నాం" అని మేయరు చెప్పారు.

కుటుంబ నియంత్రణ

ఫోర్డు సంస్థచే 818000 డాలర్ల గ్రాంటు

న్యూఢిల్లీ, ఆగస్టు 9 : భారతదేశపు కుటుంబనియంత్రణ ప్రాజెక్టులకు సహాయ పడేందుకు ఫోర్డు సంస్థ 8,18,000 డాలర్ల మొత్తంలో మూడు కొత్త గ్రాంటులను ప్రకటించింది.

ఇందులో మద్రాసు గాంధీ గ్రాంటు 4,65,000డాలర్లు,మద్రాసు ఆబ్స్ట్రెట్రిక్స్ గైనాకాలజీ సంస్థకు 1,82,000 డాలర్లు, అమెరికా ప్రజారోగ్య సంఘానికి 1,71,000 డాలర్ల గ్రాంటులు ఇవ్వబడుతున్నాయి.

గాంధీగ్రాం పిల్లి గ్రాంటు శిక్షణ, పరిశోధన, సంస్థయొక్క గ్రామీణ ఆరోగ్య, కుటుంబనియంత్రణ కార్యకలాపాలకు సహాయ పడుతుంది.

ఆబ్స్ట్రెట్రిక్స్, గైనకాలజీ సంస్థకిచ్చే గ్రాంటు ఆ సంస్థ గర్భ నిరోధక సాధనాలు, పుట్ట సంతానోత్పత్తికి సంబంధించి జరిపే పరిశోధనకు వెచ్చింపబడుతుంది.

అమెరికా ప్రజారోగ్య సంఘానికిచ్చే గ్రాంటుతో ఆ సంస్థ చేసే రెండేళ్లవరకు భారతదేశపు కుటుంబనియంత్రణ, కార్యక్రమానికి అవసరమైన సహాయ సేవలను నిర్వర్తించటానికి ఆయ్యే ఖర్చులను భరిస్తుంది. ఈ సేవల్లో కుటుంబనియంత్రణ కార్యక్రమానికి సాయపడే కొంతమంది నిపుణులను నియమించుకోవటం, భారత నిపుణులకు అమెరికాలో శిక్షణ కార్యక్రమాలను నిర్వహించటం ముమ్మగువని ఉన్నాయి.

అవినీతి నిర్మూలన కృషి ఫలితం

పరిపాలనలో పస్థితి మెరుగైందని శ్రీ నందా

బెంగుళూరు, ఆగస్టు 6: అవినీతి నిర్మూలనకు తాము తీసుకున్న చర్యల ఫలితంగా పరిపాలనలో పరిస్థితి కొంత మెరుగయినదని దేశోయాంగ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడిక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: "అవినీతి నిర్మూలనకు నేను తీసుకుంటున్న చర్యలు ప్రభుత్వ ఉద్యోగులలో భయాన్ని కల్గిస్తుందన్న కొందరి అనుమానానికి ఆస్కారమే లేదు. నిజానికి, నిజాయితీ పరులైన ఉద్యోగులందరికీ రక్షణ కల్పించబడుతుంది. గుణశీలాలకు కళంకాన్ని ఆపాదించే విధంగా ఎవరిపైనైనా ఫిర్యాదులు చేయవచ్చునని భయము ఉద్యోగులలోకనిపిస్తున్నది. ఇది సాధ్యమే కావచ్చు. కాని నిజాయితీ పరులకు ఫిర్యాదుల గూర్చి భయపడ వలసిన అవసరము లేదు.

ఫిర్యాదులు వినే ఏజన్సీ ఉనికే కొంత ప్రభావాన్ని తెలుకవల్చింది. అక్రమంగా ప్రవర్తిస్తే ఏనాడో ఒకనాడు చిక్కుల్లో పడుతామని ప్రభుత్వోద్యోగులు భయపడుతున్నారు.

నగటున రోజూ 200 ఫిర్యాదులు వస్తున్నాయి. ప్రతి ఒక్క ఫిర్యాదును చూస్తున్నాను. ప్రభుత్వ స్థాయిలో అవినీతిని నిర్మూలించేందుకై ప్రస్తుతము నాకున్నదాని కేంద్రీకరిస్తున్నాము. ఢిల్లీలోని పదవార సమితివారు విజిలెన్సు కమిషనర్ పరస్పర సమన్వితాన్ని పంబంధం పెట్టుకొని వ్యవహరిస్తున్నారు. నిఘాసంఘం ఎలా పని చేసేదీ పరిశీలించి, ఆ తరువాత అవసరమైతే దానిని తప్పక చట్టబద్ధము చేస్తాము."

5వేలమంది శాంతి సైనికుల ఆవశ్యకత

ఆచార్యభావే ఉద్ఘాటన

వార్ధా, ఆగస్టు 8 : గ్రామదానం, సర్వోదయ, భూదికృషి తదితర నిర్మాణాత్మకమైన పనుల ప్రభావారానికి దేశంలో 5000 మంది శాంతి సైనికులను సేకరించవలసిన ప్రాథమిక అవశ్యకత ఉన్నదని ఆచార్య వినోబాభావే నేడు ఉద్ఘాటించారు.

పునాలో జరిగిన మహారాష్ట్ర భూదీ, సర్వోదయ కార్యకర్తలయొక్క ఆరు రోజుల సదస్సు నివరి సమావేశంలో మాట్లాడుతూ ఆచార్యభావే భూదిని ధరించేవారిని శాంతి సైనికులుగా నిర్వచించారు. శాంతిసేన కృషి సర్వోదయ కార్యకలాపాలన్నిటియొక్క ప్రాతిపదిక కార్యక్రమం అని ఆయన అన్నారు.

శ్రీ సత్యసాయి సమాఖ్య ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఆగస్టు 8: ప్రఖ్యాత సినీనటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు నిన్న రవీంద్రభారతిలో నవత్ నగర్ వైజ్ఞానిక సంఘం 'శ్రీ సత్యసాయి సమాఖ్య'ను ప్రారంభించారు. సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ యం.ఆర్. అప్పారావు అధ్యక్షత వహించారు. నవత్‌నగర్ ప్రభుత్వ ఉద్యోగుల కాలనీ అధ్యక్షుడు శ్రీ కె. పుల్లయ్య స్వాగతము చెప్పారు.

క్రీడారంగం

దక్షిణమండల బాడ్మింటన్

ఆంధ్రప్రదేశ్ బాలురకు ఛాంపియన్‌షిప్

పురుషుల వైఫల్యం : మైసూర్‌కు విరుదు

బెంగుళూర్, ఆగస్టు 9: అంతరరాష్ట్ర బాడ్మింటన్, ఛాంపియన్‌షిప్ దక్షిణ మండలపోటీలలో మైసూర్ రెండు బిరుదులను సాధించింది. పురుషుల పోటీలో ఆంధ్రను, శ్రీలంకపోటీలో మదరాసును ఓడించటంద్వారా మైసూర్ యీ విజయాలను చేబట్టింది,

జూనియర్ ఛాంపియన్‌షిప్ ఆంధ్రకు దక్కింది.

రాత్రి యిక్కడ జరిగిన పురుషుల పోటీలలో మైసూర్, ఆంధ్రను 4-1 మ్యాచీలతోను ఓడించింది. స్త్రీల పోటీలో మొత్తం మూడు మ్యాచీలను గెల్చుకున్నది.

జూనియర్ ఛాంపియన్‌షిప్‌లో ఆంధ్ర, 2-1 మ్యాచీలతో కేరళను ఓడించింది.

ఫలితాలు : పురుషుల సింగిల్స్– జహీర్ ఉల్ హసన్ (ఆంధ్ర), ఓ. ఎస్. సేథ్‌ను (15-5, 15-6), ఎస్. ఆర్. గణపతి (మైసూర్) అబ్దుల్ వహీద్ (ఆంధ్ర)ను (18-15, 15-12) ఓడించారు.

పురుషుల డబుల్ : ఎస్. ఆర్. కె. మూర్తి, ఎస్. ఆర్. గణపతి (మైసూర్), బందేఅలీ, మహ్మూద్ నందానిలను(ఆంధ్ర(15-10, 15-6 గేముంలో ఓడించారు.

స్త్రీల సింగిల్స్ : సువర్ణ (మైసూర్), ఆర్. టి. ఇందిరి (మదరాసు)ను (11-4, 11-5) ఓడించారు.

స్త్రీల డబుల్స్‌లో శ్రీమతి విశ్వనాథ్, శ్రీమతి ఆ స్టేజ్ (మైసూర్) లు. పి. వి. విజయలక్ష్మి, గీతా శివస్వామి (15-8, 15-8)న ఓడిపించారు.

జూనియర్ డబుల్స్‌లో మహ్మంబూఅలీ, పృథ్వీరాజు (ఆంధ్ర), ఎడ్విన్ పాడువా, మాథేస్‌ను 18-14, 15-6 గేముంలో ఓడిరచారు.

జూనియర్ బాలుర సింగిల్స్‌లో, ఆంధ్రకు చెందిన మెహ్‌బూబీ అలీ, ఎడ్విన్‌పాడువానను నిన్న 15-6, 15-4 గేముంలో ఓడించి ఉన్నారు.

ఆర్.టి.సి. ఉద్యోగులకు కరువుభత్యం

కార్మికమంత్రికి విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 8: రోడ్డురవాణా కార్పొరేషన్ ఉద్యోగులసంఘం అధ్యక్షుడు శ్రీ మక్దూం మొహియుద్దీన్, శ్రీ యం. యల్. అంబయ్య (కార్యదర్శి) గురువారాడు కార్మికమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తిని కలుసుకొని ఆర్. టి. సి. ఉద్యోగులకు కరవుభత్యమును శీఘ్రంగా హెచ్చించాలని కోరారు.

ఈ సమస్యను పరిష్కరించడానికి వెంటనే చర్యలు తీసుకుంటామని కార్మికమంత్రి హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.

కరువుభత్యమును జీవనమూల్య సూచికతో జోడించేవరకు రు 15 లు హెచ్చించాలని ఆర్. టి. సి. ఉద్యోగుల యూనియన్ కోరుతున్నది. కార్పొరేషన్ ఈ వ్యవహారాన్ని ప్రభుత్వానికి పరిపించింది. ధరలు పెరుగుతూ పరిస్థితిలో అలసత్వము జరుగుతున్నందున యూనియన్ సమ్మె నోటీసు తీసుకున్నారు. పరిస్థితిని పరిశీలించి ఎక్కువకాలం కుదరకపోతే సమ్మెకు తేదీని నిర్ణయించనున్నారు. ఆగస్టు 22 న జనరల్ కౌన్సిల్ సమావేశమవుతుంది.

మధురై గాంధీగ్రామ్ కేంద్రానికి పరిగణన

మద్రాస్, ఆగస్టు 9: విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం తాలూకు గ్రామీణ విద్యా సంస్థల సంఘం దేశంలోని కొన్ని గ్రామీణ విద్యా సంస్థలను గుర్తించాలని నిర్ణయించింది.

ఈ నిర్ణయం ప్రకారం, కోయంబత్తూర్‌లోని రామకృష్ణ విద్యాలయంవద్ద గల కేంద్రము, మధురై లోని గాంధీగ్రామ్,కేంద్రము దేశంలోని మరో 12 గ్రామీణ విద్యాకేంద్రాలకు భారతప్రభుత్వం తాలూకు గ్రామీణ ఉన్నత విద్యామండలి పరీక్షలు నిర్వహిస్తున్నది, ఈ డిప్లొమాల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలచే గుర్తింపబడి ఉన్నాయి,

జైదేవ్ ముఖర్జీకి సెబాసియన్ బిరుదు

సెంట్ సెబాస్టియన్, ఆగస్టు 9: భారత ఆటగాడు జైదీప్ ముఖర్జీ, స్పెయిన్ కుచెందిన అరిల్లాతో కలిసి, సిమెంటెల్, (వెనిజులా), పింటో (బ్రెజిల్) లను పైనల్‌లో 6-3, 8-6, 6-4 గేముంలో ఓడించటంద్వారా అంతర్జాతీయ టెన్నిస్ టూర్నమెంట్ పురుషుల డబుల్సు బిరుదును సాధించారు.

వెస్టిండీస్ పర్యటనకు భారత క్రికెట్ మండలి సమ్మతి

బెంగుళూర్. ఆగస్టు 9: 1965-'66 లో వెస్టిండీస్, భారతదేశంలో పర్యటించటానికి భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు కార్యవర్గం సూత్రప్రాయంగా ఆమోదించింది. ఆర్థిక సంబంధమైన విషయాలను గురించి వెస్టిండీస్‌తో సంప్రతింపులు జరపటానికి అధ్యక్షుడు కార్యదర్శి, కోశాధికారికి అధికారం యివ్వబడ్డది.

హైదరాబాద్ జిల్లా ఒలింపిక్ సంఘం

స్వాతంత్ర్యదినోత్సవ పోటీలు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 10: హైదరాబాద్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్, బూకీంది ఆటలలో స్వాతంత్ర్య దినోత్సవ టూర్నమెంటును నిర్వహిస్తుంది.

ఫుట్‌బాల్ (జూనియర్) నాకౌట్ (జూనియర్, సీనియర్),కబడీ (జూనియర్,సీనియర్), ఖోఖో, అథ్లెటిక్స్,బరువుఎత్తుట(వెయిట్ లిఫ్టింగ్) సీనియర్, జూనియర్).

అన్నిమ్యాచీలు బాదర్‌ఘాట్‌లోని నిక్కీరీ మైదానంవద్ద ఆగస్టు 16 ఆదివారంనాడు జరుగుతాయి.

ఈ ఆటలకు ప్రవేశరుసుము ఏమీ లేదు. హైదరాబాద్ వెలుపలనుంచివచ్చే జట్లకు ఉచితవసతి సదుపాయం లభిస్తుంది. నిర్వాహకులు శ్రీ అహ్మద్ మొహియుద్దీన్ జనరల్ సెక్రటరీ, నిక్షిశీస్లీ(గౌండ్ హౌదరఘాట్, హైదరాబాద్ చిరునామాకు వ్రాయాలి.

విక్టోరియా హాస్టల్‌కు కొత్తవార్డెన్

మద్రాస్, ఆగస్టు 9: శ్రీ ఏ. రామచంద్రన్ స్థానే ప్రెసిడెన్సీ కళాశాల ప్రధాన అధ్యాపకుడు శ్రీ బి. జి. ఎల్. స్వామి, విక్టోరియా హాస్టల్ వార్డెన్ పదవిని స్వీకరించారు.

కొత్త వార్డెన్‌ను నియమించాలని, కొన్ని అదనపు సదుపాయాలు కల్పించాలని కోరుతూ హాస్టల్ విద్యార్థులు గతమాసం ప్రదర్శనలు జరిపి ఉన్నారు.

మైలాపూర్ కేసరి హైస్కూలు :

నూతన భవనాలకు 125 లక్షల పథకం

ప్రభుత్వం ఆమోదం; విరాళాలకు కృషి : వార్షిక క్రీడోత్సవసభలో వివరణ

మదరాసు, ఆగస్టు 10 : మైలాపూర్ కేసరి హైస్కూలు లో 400 మందికి మించి వసతి సౌకర్యం లేనప్పటికీ, ప్రవేశం కోరి వచ్చిన విద్యార్థులకు లేదనటం కన్న పాఠశాల సంస్థాపకుడు కాదంటు పట్ల విద్యార్థుల సంఖ్య లయోచేరాయను క్రమంగా పెరుగుతూ ఈ సంవత్సరం వెయ్యి దాటి అయిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ కె. వెంకటరాజు, గత శుక్రవారం సాయంత్రం, వార్షిక క్రీడోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

ఈ ఉత్సవానికి సినీనటుడు అక్కినేని నాగేశ్వరరావు గారు ప్రారంభోత్సవం జరుపుతూ విద్యార్థులకు శరీర వ్యాయామం యొక్క ఆవశ్యకతను గురించి వాక్రుచ్చి చెప్పారు. విద్యార్థులు ప్రాథమిక దశనుంచి ఈ రకమైన క్రీడోత్సవాలలో పాల్గొంటూ తుదకు ఒలింపిక్ ఆటలవంటి అంతర్జాతీయ క్రీడా పోటీలలో విజయాన్ని చేపట్టటం ద్వారా తాము విద్యాభ్యాసం చేసిన విద్యాసంస్థలకు, దేశానికి గూడా కీర్తి ప్రతిష్టలను ఆర్జించి పెట్టగలసిదిగా శ్రీ నాగేశ్వరరావు గారు ఉద్బోధించారు.

ఈ క్రీడోత్సవాలను ప్రారంభించవానికి తమను ఆహ్వానించినందుకు కృతజ్ఞతతెలుపుతూ ఈపాఠశాల అభివృద్ధికి ప్రధాన కారకులైన ప్రధానోపాధ్యాయులు శ్రీ వెంకటరాజు గారి కృషిని ఆయన శ్లాఘించారు.

క్రీడా పోటీలలో పాల్గొనటానికి పలువురు బాలబాలికలు ముందుకు వచ్చినందుకు ఆయన హర్షం వెలిబుచ్చారు. పాఠశాలకు ఆటస్థలం లేకపోవటం పెద్ద లోటుగా ఉన్నదని, అత్యావశ్యకమైన ఈ కొరతను తీర్చటానికి పాఠశాల పాలకబృందంవారు తగు చర్యలు తీసుకొనగలరనే ఆశించవచ్చునని గూడా ఆయన అన్నారు.

పాఠశాల విస్తరణకు ఉద్దేశించిన భవన నిర్మాణ పథకానికి తన శక్తి కొలది సహాయ పడటానికి శ్రీ మాలికొండయ్య చౌదరి వాగ్దానం చేశారు.

ఆరంభంలో బాలబాలికల బృందాలు రంగు రంగుల పతాకలు ధరించి జరిపిన మార్చి పాస్టులో శ్రీ చౌదరి వందన స్వీకారం చేశారు. పిమ్మట ప్రధానోపాధ్యాయుడు శ్రీ వెంకటరాజు, ముఖ్య అతిథికి, తదితర అహుతులకు స్వాగతం చెబుతూ పాఠశాల చరిత్రను క్లుప్తంగా వివరించారు.

ఈ పాఠశాల స్థాపింపబడి దాదాపు 25 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ తగినన్ని భవనాలు,ఆటస్థలాలు తదితర సాధన సామగ్రు బాగు సంతరించుటం ఇంటివరకు సాధ్యంకాలేదని, అయినా విద్యార్థులలో విద్యాభ్యాసం చేసే బాలబాలికలు, ఒక విద్యార్థులా క్రీడలు ముఖ్యమైనవి భవిష్యత్తులో ఉన్నతాధికారులు ప్రధానోపాధ్యాయులు యుక్తియుక్తంగా చెప్పారు. అయినప్పటికీ పాఠశాల విస్తరణను గురించి నిరంతరంగా ఎదురుచూస్తూనే ఉన్నామని నిరుదు, అప్పటి ఆర్థిక మంత్రి ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం గారు పాఠశాల దర్శించటానికి వచ్చి నప్పుడు తగు సహాయాన్

వియత్నాంపై సైరికా చర్యలు

ర్జాతీయ పర్యవేక్షక సంఘానికి లనాధికారం లేదు : భారత్ వైఖరి

న్యూఢిల్లీ, ఆగస్టు 9: వియత్నాం తీరస్థావ పై అమెరికా ఇటీవల ంచిన దాడులకు సంబం ంచిన సంఘటనలను పరిశీ ంచే అధికారం జనీవా ఒప్పందాలక్రింద వియత్నాం అంతర్జాతీయ పర్యవేక్షక సంఘానికి లేదని భారత ప్రభుత్వం అభిప్రాయపడు తున్నట్లు తెలుస్తున్నది.

భారత విదేశాంగశాఖలో ఉన్నతస్థాయి మంతనాలు జరిగిన అనంతరం, కామన్వెల్త్ వ్యవహారాల కార్యదర్శి శ్రీ పి. కె. ఝా, విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌లతో సంప్రదించి ఈ అభిప్రాయాన్నినిర్ధారణచేసుకున్నట్లు విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్. ఈ నిర్ణయాన్ని, పర్యవేక్షకసంఘంలో భారత ప్రతినిధికి అందజేసినట్లు గూడా తెలియచున్నది.

టాంకిన్ సింధుశాఖ ఉదంతాన్నిగురించి, ఆ తర్వాతజరిగిన అమెరికా దండయాత్రలను గురించి పర్యవేక్షకసంఘానికి నివేదించబోతున్నట్లు ఉత్తరవియత్నాం ఒక ప్రకటనచేసింది. కాని ఇంతవరకు ఈ నిజ్ఞప్తి ఆ పర్యవేక్షక సంఘానికి అందినట్లు లేదు. అందిందన్న వార్త మాసంధిల్లికి అందలేదు. అంతేగాక, ఉత్తర వియత్నాం నుంచి భారత్‌కు గూడా ఇటువంటి వర్తమానాలు రాలేదు. ఈ సంగతులను గురించి ప్రత్యక్ష మార్గంగా, అందలేదు.

అయితే ఉత్తర వియత్నాం ఫిర్యాదును పురస్కరించుకొని ఈ సంఘం ఎట్లాగూ సమావేశం, ఈ ఫిర్యాదునుగూర్చి చర్చించే అధికారం లేనకు వున్నదీ, లేనిదీ చర్చించవలసి వుంటుంది గనుక భారత ప్రభుత్వం తన యీ వైఖరిని ఆ సంఘంలోని భారత ప్రతినిధికి తెలియజేసింది.

అయితే ఈ సంఘంలోని మిగతా రెండు రాజ్యాల వైఖరి ఏమిటో యింకా తెలియరాలేదు.

జనీవా ఒప్పందం మీద సంతకం చేసిన రాజ్యాలు నిమగ్నా చేస్తేనే, ఈ సంఘం పరిశీలించగలదని, సంతకం చెయ్యనివారు జరిపిన చర్యలను పరిశీలించే అధికారం ఈ సంఘానికి లేదని భారతదేశం భావిస్తున్నది. 1954 జనీవా ఒప్పందంపై అమెరికా సంతకం చెయ్యలేదు.

ఒకవేళ ఉత్తర వియత్నాం తన ఫిర్యాదులో దక్షిణ వియత్నాంను, లావోస్‌ను ఇరికిస్తే అంతమేరకు మాత్రమే—అంటే ఆ రాజ్యాలు జరిపిన చర్యలవరకు మాత్రమే ఈ సంఘం పరిశీలించవలసి వుంటుంది.

జనీవా ఒప్పందంలో చేరివున్న దేశాలు గనుక ఇటువంటి చర్యలు జరిపినా, ఈసంఘం అధ్యక్షునదనిలో భారతదేశం అందుకు సంబంధించిన బాధ్యతలను నిర్వహించడానికి పనుదీయదు అని ఈ వర్గాలవారు పేర్కొంటున్నారు.

ఇది ఇట్లా వుండగా ఉత్తరవియత్నాంపై అమెరికా కొనసాగించివున్న చర్యలను కంబోడియా ఎత్తిచూపి శ్రీ సీహనౌక తీవ్రంగాఖండించారు. లాంగోకు సమీపంలోవున్న ప్రపోంగ్ ఖోమ్ లగేచో ఒక బహిరంగసభలో మాట్లాడుతూ శ్రీ సీహనౌక ఇంకా ఇట్లా అన్నారు: "ఏమిరో బారెల్లో బోట్లుపట్టి రమ నౌకలమీద దాడిచేశాయన్న సాకుతో అమెరికా దాడులు పెరుగుతుంది. ఈబోట్లు ఉత్తర వియత్నాంకు చెందినవని అమెరికావారు ఆరోపించారు, ఆరోపించి ఉత్తర వియత్నాంమీద యుద్ధం సాగిస్తారు. అయితే కమ్యూనిస్టు మండలంలో పెద్దరాజ్యాలు ఈ దురాక్రమణమునుమాన్తూ చేతులు కట్టుకు కూర్చుంటాయని నేనెప్పుడూ భావించలేదు.

"దక్షిణ వియత్నాంలో అమెరికా సాగిస్తున్నయుద్ధం అపజయంపాలై తీరుతుంది.

ఉత్తర వియత్నాంకు చైనా సహాయం

అమెరికా దురాక్రమణ నిమిత్తమైనందుకుగాను ఉత్తర వియత్నాంకు చైనా అవసరమైనన్ని సహాయం చెయ్యడానికి కృతనిశ్చయం అయివున్నట్లు చైనా కమ్యూనిస్టుపార్టీ ఉన్నత సభ్యులొకరు వేడుకభృతుల సభలో చేశారు.

పెకింగ్‌లో అమెరికన్ వ్యతిరేక ప్రదర్శనల సందర్భంలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఈయన ఈ మాట చెప్పారు. చైనా ప్రధాని శ్రీ చౌఎన్‌లైగూడా ఈ సభకు హాజరైనారు.

"అవసరమైతే" అంటే ఏమిటోమాత్రం అయన వివరించలేదు.

దినిగిబట్టి అగ్నేయ ఆసియాలో ఏమీ చెయ్యాలని చైనా సంకల్పించుకున్నదనీ, అయితే ఆ పర్యవసుగూర్చి ఇంకా యిదమిద్ధంగా నిర్ణయం చేసుకోలేదని పరిశీలకులు భావిస్తున్నారు.

ఈ లోగా చైనా కమ్యూనిస్టుపార్టీపత్రిక అమెరికాకు ఒక హెచ్చరిక చేసింది. ఉత్తర వియత్నాంపై హఠాత్తుగా దాడిజరిపినందుకు సంతోషించవద్దని, దీనినుంచి అమెరికా తేలిగ్గా బయటపడబాలదని ఒక సంపాదకీయం వ్రాసింది.

షావోషీ హెచ్చరిక

పెకింగ్ స్పోర్ట్సు స్టేడియంలో జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ చైనా అధ్యక్షుడు శ్రీ షావోషీ గూడా అమెరికాకు ఒక హెచ్చరిక చేశారు. ఉత్తర వియత్నాంపై అమెరికాదాడులకు దిగిన కారణంచేత, ఉత్తర వియత్నాంను బలపరిచే దేశాలకు ఈ దురాక్రమణను ప్రతిఘటించే హక్కు వున్నదన్నారు.

తిరిగి పెకింగ్‌లో జనం లక్షలమంది ఉత్తర వియత్నాంకు సమర్థిస్తూ ప్రదర్శనలు చేశారు.

జకార్తాలోగూడా ఇటువంటి ప్రదర్శనలు జరిగాయి.

కృశ్చేవ్ సలహా

అమెరికా 'దురాక్రమణ'ను "సముద్రపు దొంగల చర్యలతో పోలుస్తూ రష్యాలో జడ్జీ విభిన్న అనేపోట శ్రీ కృశ్చేవ్ ఉపన్యసించారు. ఈ ఉపన్యాసాన్ని 'ఇజ్వెస్తియా' ప్రచురించింది.

"అమెరికానుక ఇప్పుడు యుద్ధాన్ని ప్రారంభిస్తే, అందు ఈ పెట్టుబడిదారీ వర్గం పూర్తిగా నాశనం అయిపోతుంది" అన్నారు.

దక్షిణ వియత్నాంలో రక్షణ సన్నాహాలు

ఇది ఇట్లా వుండగా దక్షిణ వియత్నాంలో రక్షణ సన్నాహాలు అధికమైనట్లు వార్తలు వస్తున్నాయి. సైగాన్ వీధుల్లో సైనిక శకటాలు, సంచార విమాన విధ్వంసక శకటాలు, కదలాడుతున్నాయి. విమానదాడి హెచ్చరికలు చేయబడుతున్నాయి.

ఉత్తర వియత్నాంలోనికి చైనా జెట్ విమానాలు చేరాయని, 17వ అక్షాంశ రేఖమీద ఉత్తర వియత్నాం సైన్యాలు కేంద్రీకరింపబడుతున్నాయని దక్షిణ వియత్నాం ప్రధాని ప్రకటించారు. సైగాన్‌లో అమెరికా సైనికోద్యోగుల సెలవులు రద్దుచేయబడినాయి.

సైప్రస్‌లో టర్కీచర్యపై మండలిలో చర్చ

యుద్ధవిరమణకు అధ్యక్షుడు నీల్‌సన్ విజ్ఞప్తి

జ్యూరాజ్యసమితి, ఆగస్టు 9: సైప్రస్‌మీద బాంబులు వేయటం, సైనికదళాలను ప్రయోగించటం మానుకోవలసిందని టర్కీకి, వెంటనే సైన్యాలకు పోరు విరమణ ఉత్తర్వు జారీచేయవలసిందని సైప్రస్ ప్రభుత్వానికి భద్రతామండలి అధ్యక్షుడు శ్రీ నీల్‌సన్ విజ్ఞప్తిచేశారు.

గ్రీక్ ప్రతినిధి శ్రీ డిమిట్రి బిట్సోయిస్ మాట్లాడుతూ. భద్రతామండలి అధ్యక్షుని విజ్ఞప్తి ఫలించక, మధ్యాహ్నం 3 గంటలవరకు నాటకూడా టర్కీవిమానాలు దాడి కొనసాగించినట్లయితే గ్రీస్, సైప్రస్‌కు తోడ్పడగలదని, ఈ సంగతి తమ ప్రభుత్వం తమకు తెల్పిందని స్పష్టంచేశారు.

బెల్జియన్ ప్రతినిధి శ్రీ అల్బెర్ట్‌ఉస్టర్ చేసిన ఒక సూచనను పురస్కరించుకొని భద్రతామండలి అధ్యక్షుడు శ్రీ పిల్వెర్ట్ ఎల్సెన్ (నార్వే) పై విజ్ఞప్తిచేయడానికి సంసిద్ధత వెల్లడించారు.

శ్రీ పిల్వెన్ ఈ విజ్ఞప్తిని వోటిమాటగా చేస్తూ, మండలి కార్యాలయం దీనిని అయా దేశాలకు అందజేయగలదని తెల్పారు.

మండలి రెండవసారిగా జరిపిన అత్యవసర సమావేశంలో ఈ విజ్ఞప్తి చేయబడింది. దీనికి సభ్యులెవరూ ఆక్షేపణ తెల్పలేదు.

మండలి మొట్టమొదటిసారిగా నిన్నరాత్రి సైప్రస్ సమస్యపై అత్యవసరచర్చ జరిపింది. సైప్రస్‌పైన టర్కీ దండయాత్ర జరిపే ప్రమాదం కలదన్న ఆరోపణ విషయంలో తీసుకొనదగు చర్యనుగూర్చి సభ్యులు ఒక అంగీకారానికి రానందున ఈ సమావేశం వాయిదావేయడింది.

టర్కీ ప్రతినిధి శ్రీ ఓనర్‌ఇర్డాస్ ఈ ఆరోపణను ఖండించారు. సైప్రస్ ప్రతినిధి శ్రీ రోజెన్ పిన్ మాట్లాడుతూ, దండయాత్రకు బయలుదేరిన టర్కీ సైనికదళాలు సైప్రస్ ద్వీపానికి 15 మైళ్ల దూరం వరకువచ్చి తిరిగి వెళ్లాయన్నారు.

అలీకుమునుపు శ్రీ ఇల్బాస్ తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ, జులై మాసాంతానికి సైప్రస్‌లో మొత్తం 7.00 మందికల సైనికులాన్ని గ్రీస్ సమాయత్తం చేసుకున్నదనీ, ఈ వార్తను సమితి వర్గాలుకూడా ధృవపరచాయనీ తెల్పారు.

శ్రీ పిల్వెన్ వోటిమాటగా చేసిన విజ్ఞప్తిని ఆమోదించవలసిందని కోరుతూ, బ్రిటన్, అమెరికాలు నేడు మండలికి సమిష్టిగా ఒక తీర్మానాన్ని సమర్పించాయి.

అమెరికా ప్రధాన ప్రతినిధి శ్రీ అడ్లాయ్ స్టీవెన్‌సన్ తీర్మాన పాఠాన్ని మండలి సభ్యులకు వినిపిస్తూ అన్ని పక్షాలవారు పోరు విరమిస్తేతప్ప "బహుశా కొన్ని గంటలలో ముప్పు ఏర్పడవచ్చు"నని అన్నారు.

నేడు సమావేశంలో టర్కీ ప్రతినిధి పర్సాన్ ప్రసంగిస్తూ, భద్రతామండలి చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేయటంలో తమ ఉద్దేశ్యం సైప్రస్ దురాక్రమణ అంతమయ్యేట్లు చేయటమేనని చెప్పారు. మండలి అధ్యక్షుడు చేసిన విజ్ఞప్తి నిర్మాణాత్మకమైనదనీ, సైప్రస్ ప్రభుత్వం దానిని పాటించగలదని ఆశిస్తున్నామనీ అన్నారు.

సైప్రస్ ప్రధాన ప్రతినిధి శ్రీ జెనన్ రోసెడిస్ మాట్లాడుతూ, మండలి రెండవ సారిగా అత్యవసర సమావేశం జరుపుతున్న ఈ సమయంలోనే, టర్కీకి చెందిన రెండు డెస్ట్రాయర్లు మన్‌సారా జలాంతో ఉన్నాయనీ, "నేను మీతో మాట్లాడుతున్న ఈ తరుణంలో సైప్రస్‌మీద బాంబులవర్షం కురుస్తోందనీ చెప్పారు.

సైప్రస్ వాసులు ఇందుకుఎలాంటి ప్రతీకార చర్యలు తీసుకోలేదనీ, "న్యాయ విరుద్ధము, కేవలం నేరపూరితము అయిన ఈ దాడికి "కారణంగా చెప్పకోవడగునని ఏదీవాదు నిస్పృహలుంచి చేయలేదనికూడా తెలియజేశారు.

టర్కీ విమానాలు తమపై పోవోస్ సమీపాన గలఒక ఆస్పత్రి మీద బాంబులు వేసినట్లు సైప్రస్ నుంచి తమకువార్త వచ్చిందనీ, టర్కీ విమానాలు నిస్పృహతోనే దాడి మూలంగా గాయపడిన వారికి ఆఅస్పత్రిలో చికిత్స జరుగుతున్నదనీ, చేదు అ విమానాలు కురిపించిన అగ్నివర్షానికి క్షతగాత్రులు, వారికి చికిత్స చేస్తున్న వైద్యులు కూడా మరణించారని శ్రీ రోజెన్ పేర్కొన్నారు.

చకోస్లావేకియా ప్రతినిధి శ్రీ జరిహాజెక్ ప్రసంగిస్తూ, భద్రతామండలి చేసే విజ్ఞప్తి "వాస్తవిక పరిస్థితులకు, సమితి నిబంధనావళికి అనుగుణమైనదిగా ఉండాలన్నారు.

సోవియట్ ప్రతినిధి శ్రీ సిస్లాటవ్ మొరాజోక్ సూటిగా మాట్లాడుతూ, బ్రిటన్—అమెరికాలు ముసాయిదా తీర్మానం, మండలి అధ్యక్షుడు టర్కీ, సైప్రస్‌లకు చేసిన విజ్ఞప్తిని బలపరిచాయన్నారు.

టర్కీ ఎన్నికి దురాక్రమణను ఆపాలన్న సూచనే ఈ ముసాయిదా తీర్మానంలో లేదని పేర్కొన్నారు:

బ్రాజిల్, నార్వేల ప్రతినిధులు, బ్రిటన్ అమెరికాల ముసాయిదా తీర్మానాన్ని బలపరచాయి.

ఎ. పి. జైన్ హర్షం

న్యూఢిల్లీ, ఆగస్టు 10: పార్లమెంటు సభ్యుడు ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడుఅయిన శ్రీ అజిత్‌ప్రసాద్‌జైన్, నూతన అధ్యక్షుడుగా శ్రీ త్రిపాఠీ ఎన్నికకావటంపై వ్యాఖ్యానిస్తూ, న్యాయం జరిగినందుకు తాను ఆనందిస్తున్నానన్నారు.

ఇందులో జయాపజయాల ప్రసక్తేలేదనీ న్యాయంగా ఎన్నిక కావలసినవ్యక్తి ఎన్నికైనాడనీ ఆయన అన్నారు.

'ఈ పోటీని ఏవర్గానికీ గెలుపుగా భావించరాదు'

యు. పి. కాంగ్రెస్ నూతన అధ్యక్షుడు త్రిపాఠీ అభిప్రాయం: నల్గురు ఉపాధ్యక్షుల ఎన్నిక

లక్నో, ఆగస్టు 10: ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ సంఘం నూతన అధ్యక్షుడు శ్రీ కమలాపతిత్రిపాఠీ, నిన్న ఢిల్లీలో ఓట్లు తిరిగి లెక్కించబడినపిమ్మట ప్రకటించిన ఫలితాలపై వ్యాఖ్యానించటానికి నిరాకరించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ఉత్తరువుప్రకారం యీ ఓట్లను తిరిగి లెక్కించటం జరిగింది. ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం అధ్యక్ష పోటీలో శ్రీ త్రిపాఠి, ఆచార్య ప్రత్యర్థి అయిన శ్రీ చంద్రభాను గుప్తాను ఓడించి ఎన్నిక అయినట్లు ప్రకటించబడ్డది.

ఈ ఎన్నిక ఫలితాలపై శ్రీ త్రిపాఠీ ఏ విధమైన వ్యాఖ్యానంగానీ చేయనప్పటికీ, యీ పోటీ ఏదో ఒక వర్గానికి విజయంగా భావించటం సరికాదని ఆయన భావిస్తున్నట్లు అయన సన్నిహితవర్గాలవారు తెలియజేశారు. సంస్థను సమర్థంగా నడిపించటానికి కాంగ్రెస్‌వాదులు ఆదేదీక్షతో కృషిచేయవలసి ఉన్నదని ఆయన భావిస్తున్నట్లు వీరన్నారు. ప్రస్తుత ఆహార ప్రతిష్ఠంభనలోపాటు వివిధ సమస్యలను పరిష్కరించటంలో తనశక్తి యుక్తులను ధారపోయాలనిగూడా ఆయన భావిస్తున్నారు.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షపీఠంనుంచి పదభ్రష్టుడైన శ్రీ సి. బి. గుప్తా, విలేకరులతో మాట్లాడుతూ యీ వార్తలో ఆశ్చర్యపడవలసినదేమీలేదనీ, ఓట్ల పునర్గణన ఫలితం తనకుయిదివరకే తెలుసుననీఅన్నారు.అంతకంటే అధికంగా చెప్పటానికి ఆయన నిరాకరించారు.

ఓట్ల పునర్గణనలో శ్రీయుతులు చరణ్ సింగ్, అజిత్‌ప్రసాద్‌జైన్, అలుగురాయ్ శాస్త్రి, శ్రీమతి సుచేతాకృపలానీలు ఉపాధ్యక్షులుగాను, శ్రీ చతుర్భుజశుక్ల కోశాధికారిగాను ఎన్నికైనట్లు ప్రకటన జరిగింది. 1964 మేలో జరిగిన ఎన్నికల్లోగూడా వీరే ఎన్నికైనారు. ఈ పర్యాయం వీరి మెజారిటీలు మాత్రం స్వల్పంగా తగ్గాయి.

కాంగ్రెస్ కార్యవర్గ సభ్యత్వానికి మంత్రి వర్గీయులవర్గానికి చెందిన శ్రీమతి తారాతర్వాల్‌స్థానే పోటీపడ్డ సిరిచెందిన శ్రీ వీరేంద్ర వర్మ ఎన్నికైనట్లు ప్రకటించబడ్డది.

ప్రదేశ్ కార్యవర్గంలో తమను బలపరచేవారు యిద్దరు 15 మంది ఉన్నారని పోటీ పడ్డవారు చెప్పుకొన్నారు. వీరిలో అధ్యక్షుడు, ముగ్గురు ఉపాధ్యక్షులు కోశాధికారి, పదిమంది కార్యవర్గసభ్యులు తమ పక్షాన ఉన్నారని వీరు తెలిపారు. పీ. చెట్టియార్ప్రకారం, గుప్తావర్గానికి ప్రదేశ్‌కార్యవర్గంలో ఒక ఉపాధ్యక్షురాలు శ్రీమతి కృష్ణలతోపాటు నలుగురు సభ్యులు ఉన్నారు. అయితే ఆమె తనరాజీనామాను సమర్పించింది.

విన్నఢిల్లీలోని అఖిలభారత కాంగ్రెస్‌సంఘ కార్యాలయంవద్ద జరుపబడిన ఓట్లపునర్గణనకు శ్రీ గుప్తా హాజరుకాలేదు.

శ్రీ త్రిపాఠీ ప్రతినిధులుగా శ్రీయుతులు అలుగురాయ్‌శాస్త్రి, గోవింద్ పంత్, ఎం.పి. శుక్లాలు హాజరైనారు. ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ లక్ష్మీసేన్, ఓట్లు లెక్కించారు. శ్రీ నందా పరిశీలకులో అఖిల భారత కాంగ్రెస్‌సంఘం న్యాయ సలహాదారు శ్రీ దేవక్ చౌధరీ, 20 మంది సదస్యులు సీల్బందీ శ్రీ సేన్‌కు సహాయకులుగా పనిచేశారు.

కేంద్ర ఉద్యోగుల ఆందోళన సమర్థించదగినదికాదు

—నందా సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 9: సమస్యయావత్తు ప్రభుత్వ పరిశీలనలోవుండగా అదనపు కరవుభత్యం కోరుతూ మధ్యలో ఆందోళన వగైరా లేవదీయడం కేంద్రసిబ్బందికి తగదని దేశీయాంగమంత్రి శ్రీ నందా నేడు అన్నారు.

ధరల పెరుగుదలకు విరసనగా ఆగస్టు 12 న పూరేగింపులు, ప్రదర్శనలు, జరపాలని కేంద్ర ఉద్యోగుల—కార్మికుల సమాఖ్యవేసిన నిర్ణయంపై వ్యాఖ్యానిస్తూ శ్రీ నందా పమ్మెలకు దిగడం బాధ్యతా రహితమైన చర్యగా పర్శించారు. దీనివల్ల ఉత్పత్తి దెబ్బతిని లేదా ధాన్యాల రవాణా ఆగిపోయి తీవ్ర నష్టం సంభవించగలదని హెచ్చరించారు. రక్షణశాఖ సంస్థలలోను ఇతర ముఖ్యకేంద్రాలలోను పనిచేసేవారు ఒకగంటసేపు పని ఆపినా అసమంజసమే కాగలదని చెప్పారు.

"ఉద్యోగుల పెరుగుదల ప్రతిపాదనీ—వ్యవసాయదారులలో తమ అవసరాలకు మాత్రమే పండించుకునేవారు మినహా—దెబ్బ తీస్తున్నది. సమాజంలో ఉద్యోగుల బత్తెం హెచ్చింపు తప్పనిసరి అయింది. దీనిఫలితంగా ద్రవ్యోల్బణం సూచనలు తలెత్తాయి. సమాజం యావత్తు, ప్రభుత్వంలో సహా ఈ విషయంపై ఆందోళన పడుతున్నారు. అది కష్టమయిన సమస్య. పరిస్థితి కనుగుణంగా ప్రభుత్వం కొన్నిచర్యలు తీసుకున్నది. కరవు బత్తెం పెంచడంద్వారా జీవనవ్యయం పెరుగుదలభారం తగ్గించబడింది. పైగా ఇంకా ఏమయినా ఇవ్వవలసి వుంటుందేమో పరిశీలించాలని కోరుతూ ఒక స్వతంత్ర ట్రిబ్యునల్‌ను నియమించాం.

"రెండవ వేతనసంఘం దీనిని పరిశీలించింది. ఏ విధంగా వ్యవహరించాలో సూచించింది, ఇప్పుడు ఇంకా ఏ సమయం అవసరమో ప్రభుత్వం ఆలోచిస్తున్నది. కనుక కేంద్ర సిబ్బంది ఆందోళనలు, ఉద్యమాలు, నడపడం సమర్థనీయం గాదు."

మీ శిరోజములకు క్రొత్త శోభ

స్వస్తిక్
పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్

శిరోజములను మృదువుగాను పొగనుగాను వుంచుతుంది



కొద్దిగా స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్‌తో శిరోజాలను దాస్తుకోండి. శిరోజములను మూడు భాగాలుగా విభజించండి; మధ్యభాగమును పైకెత్తి పరిపక్వపిలుగా ప్రక్కకు పెట్టండి. మిగతారెండుభాగములను అడ్డుగా ఆ పెట్టి పట్టూ రెండువైపులా పెట్టండి ఆలంకార పద్ధతులో ఆ పట్టును శృంగారించండి. పెట్ట క్రింది వైపు మిగతాభాగమును దువ్వండి. మృదువైన శిరోజములకు పూర్తిగా అందమైన స్టైయిల్ సమకూడుతుంది.

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్ బొంబాయి.

మీ తెలివితేటలకు పదిలో ఏవృత్తి బాగాపనికి వస్తుంది?

సరిగా ఎన్నుకోడానికి ఈ కరపత్రాలను చదవండి



హార్టికల్చరిస్ట్	పేటరన్ మేకర్
జూఆలజిస్ట్	అక్కౌంటెంట్ నర్స్
ఆటోమొబైల్ ఇంజినీర్	శానిటరీ ఇన్‌స్పెక్టర్
ఆర్కిటెక్ట్	టీచర్ (హైస్కూల్)
మెరీన్ ఇంజినీర్	లైబ్రేరియన్
ఎలెక్ట్రీషియన్	టీచర్ (బేసిక్ ఎడ్యుకేషన్)
పైర్‌మన్	గ్రామసేవిక
లైన్‌మన్	పంచాయతీ సెక్రటరీ
జనరల్ షెంట్ ఫిట్టర్	రిసెర్చ్ వర్కర్
షీట్ మెటల్ వర్కర్	ఎయిర్ హోస్టెస్
వెల్డర్	కమర్షియల్ ఆర్టిస్ట్
మెషీన్ గ్రైండర్	కమ్యూనిటీ ప్రాజెక్టులలో ఉద్యోగాలు
టర్నర్	
హెల్డర్	.....ఇతర వృత్తులు

మీ కాపీలను (ఇంగ్లీషు లేక హిందీ) మీ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజి, ప్రభుత్వ పుస్తక విక్రేతలనుండి కొనుకోండి.

డైరక్టరేట్ జనరల్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ & ట్రైనింగ్
గవర్నమెంట్ ఆఫ్ ఇండియా

DA 64172

మీరూ అంగీకరిస్తారు



టాటా-ఫిన్లే టీ

సాటిలేని టీ!

తాజా టీ

తాజాగా వుంచుటకు టాటా-ఫిన్లే టీని ప్రత్యేకమైన ప్యాకింగ్‌లో సురక్షితముగా భద్రపరచుతారు.

పరిమళమైన టీ

అతి సున్నితమైన పరిమళమిచ్చుటకు కావలసిన కోమలమైన అకులను మొగ్గలనే టాటా-ఫిన్లే టీలో ఉపయోగిస్తారు.

ఉత్తమ టీ

టాటా-ఫిన్లే టీ మిశ్రణ (బ్లెండింగ్) అతి నిపుణతతో చేస్తారు. కనుకనే ఈ టీ చిక్కగా రుచికరంగా వుంటుంది.

సూచించిన చిల్లర ధరలు
(అన్ని పన్నులు అదనము)

ప్రెస్టిజ్ డార్జిలింగ్ లీఫ్ టీ	500 గ్రా. టిన్	రూ. 6.32
'లలిత్' లీఫ్ టీ	500 గ్రా. ప్యాకెట్	రూ. 4.92
'మిలాప్' లీఫ్ టీ	500 గ్రా. ప్యాకెట్	రూ. 3.75
'బహదూర్' డస్ట్ టీ	500 గ్రా. ప్యాకెట్	రూ. 4.42
'షాన్' డస్ట్ టీ	500 గ్రా. ప్యాకెట్	రూ. 3.37

ఈ క్రింది రకాలలోను, ప్యాకింగ్స్‌లోను టాటా-ఫిన్లే టీ దొరుకుతుంది:-
ప్రెస్టిజ్ డార్జిలింగ్, లలిత్ లీఫ్ టీ
మిలాప్ లీఫ్ టీ, బహదూర్ డస్ట్ టీ,
షాన్ డస్ట్ టీ

BI-TFN-9-TEL

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ శ్రావణ శు॥ చవితి 1964 సం॥ ఆగస్టు 11 మంగళవారం సం॥ చవితి సా 5-42 ఉత్తరషఢ్జుడి వ 11-24; వర్జ్యం సా. 7-57 ల 9 35 కు.

శు॥ పంచమి ఆగస్టు 12 బుధవారం బు॥ పంచమి సా. 5-38; హస్త వ. 11-51; వర్జ్యం రా. 8-14 ల 9-55 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవరయప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరమధనము పరమధర్మపథము కేల్కన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ శ్రావణ శు॥ చవితి
మంగళవారం

టర్కీ దురంతం

సైప్రస్‌పై హఠాత్తుగా టర్కీ తలపెట్టిన సైనిక చర్య సభ్య ప్రపంచాన్ని దిగ్భ్రాంతిలో ముంచివేసింది. మొన్న అటు మొన్న గుంపులు గుంపులుగా విమానాలను పంపి సైప్రస్‌లోని గ్రీక్ పట్నాలపైనా పల్లెలపైనా అఖరికి ఆస్పత్రులపైనా రాకెట్లు, నపాం బాంబులు గుప్పించి అమాయకు లనేకులను హత మార్చింది. అపిమ్మట ప్రత్యక్షంగా సైన్యాలను పంపి సైప్రస్‌పై దండయాత్రకు ఉపక్రమించింది. టర్కీ సాగిస్తున్న ఈ పైశాచిక చర్యలను, ప్రపంచంలో శాంతిప్రియులు స్వాతంత్ర్యాభిలాషులుతీవ్రంగా గర్హించక తప్పదు.

సైప్రస్‌లో టర్కిష్ సంతతికి చెందిన అల్పసంఖ్యాకులు, అక్కడి గ్రీకుల చేతుల్లో హింసలపాలవుతున్నందునా తామే చర్యలు తీసుకోవలసివచ్చిందని, 1960 ఒప్పందం ప్రకారం ఇలా కల్పించుకోగల అధికారం తమకున్నదని టర్కీ వాదిస్తోంది; టర్కిష్ అల్పసంఖ్యాకులను కాపాడటానికి, అధిక సంఖ్యాకులైన గ్రీక్ ప్రజలపై బాంబులు గుప్పించడం సరియైన మార్గమేమో, ఒక దేశానికి చెందిన ప్రజలు మరో దేశంలో అల్పసంఖ్యాకులుగా ఉంటే వారిని రక్షించడానికి అనుసరించాల్సిన పద్ధతి ఇదేనేమో టర్కీకే తెలియాలి. సైప్రస్‌పై టర్కీ ఇప్పుడు తీసుకుంటున్న చర్యకు, టర్కిష్ అల్పసంఖ్యాకుల రక్షణ అనేది ఒక సాకు మాత్రమే. సైప్రస్‌లో రాజ్యాంగ ప్రతిస్తంభన ప్రారంభమైనప్పటి నుంచీ, ఆ దీవిపై సైన్యాలుదింపి ఆక్రమించుకోవాలని టర్కీ ప్రయత్నిస్తూనే ఉంది. నిజానికి ఇప్పుడు జరుగుతున్న ఈ దాడులు, దండయాత్ర జూన్ మొదటివారంలోనే జరిగి ఉండేవి. కాని అప్పట్లో అమెరికా కల్పించుకుని వారించినందున, సైప్రస్‌కు ప్రయాణమైన టర్కిష్ యుద్ధనౌకలు వెనక్కు మళ్ళాయి. ప్రస్తుతం అమెరికా ఉత్తర వియత్నాం వ్యవహారంలో నిమగ్నమై ఉండటంవల్ల నేమి, ప్రపంచదృష్టి ఆగ్నేయాసియా వైపు మళ్లడంవల్ల నేమి టర్కీ యిప్పుడీ దుస్సాహసానికి ఒడిగట్టిందేమో తెలియదు.

సైప్రస్ చిన్నదేశం గాబట్టి, టర్కీ సునాయాసంగా ఆక్రమించుకోగల దనుకోవడం పొరపాటు. సైప్రస్‌లో టర్కిష్ అల్పసంఖ్యాకుల రక్షణ విషయంలో టర్కీకి ఎంతబాధ్యత ఉన్నదో, అక్కడి గ్రీకుల రక్షణ విషయంలో గ్రీస్‌కుకూడా అంత బాధ్యత ఉన్నది. 1960 ఒప్పందాన్ని మరిచి సైప్రస్‌లో టర్కీ మాదిరే గ్రీసుకూడా సైన్యాలు దింపవచ్చు. ఇప్పుడు జరుగబోయేది కూడా అదే. పర్యవసానం టర్కీ గ్రీస్ సైన్యాలు ప్రత్యక్షంగా తలపడి సైప్రస్‌ను రణరంగంగా మార్చివేస్తాయి. ఈ లోపున టర్కిష్ అల్పసంఖ్యాకుల స్థితి మరీ ఘోరంగా తయారవుతుంది. సైప్రస్‌లోగల ప్రతి టర్కిష్ గ్రామాన్ని తగుల బెడతామని సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్ చేసిన హెచ్చరికనుబట్టి అది గ్రహించవచ్చు.

సైప్రస్ పరిస్థితి గురించి ఏదో కొత్తగా తెలిసివచ్చినట్లు పాశ్చాత్యరాజ్యాలవారు అందోళన ప్రకటించడం ఆశ్చర్యంగా ఉంది. టర్కీ ఇవాళటి ఈ దండయాత్రకు ఎప్పటినుంచోసిద్ధంగా ఉన్నదని అందరికీ తెలుసు; సైప్రస్ సమస్యను పరిష్కరించడానికి భద్రతామండలి చేస్తున్న కృషిలో సహకరించకపోగా ఆ కృషిని భగ్నం చేయడానికి, ఉద్రిక్తత పెంచడానికి టర్కీ అదేపనిగా ప్రయత్నిస్తూనేఉంది; అంతిర్యుద్ధం కోసం టర్కిష్ అల్పసంఖ్యాకులు తయారుచేసిన 10 వేల సైన్యం చాలదన్నట్లుగా మరో 1000 సైన్యాన్ని ఇది వరకే దొంగచాటుగా సైప్రస్‌లో ఉంది. దీనికి ప్రతిగా అటు గ్రీస్ కూడా స్థానికంగా ఉన్న 40 వేల సైప్రస్ సేనకు తోడు మరో ఐదారు వేల సైన్యాన్ని దింపింది. పరిస్థితి ఏక్షణాన్నైనా భగ్గుమనే హాయలు ఇప్పటికే నాలుగైదు వారాల క్రితమే కనిపించాయి సైప్రస్ క్షేమాన్ని కాంక్షించే రాజ్యాలు ఇదివరకే చర్య తీసుకుని ఉంటే ఈ నాటి ప్రమాదం నివారితమైఉండేది. ఇప్పటికైనా వెంటనే తగుచర్య తీసుకొని భద్రతామండలి తీర్మానాన్ని పాటించేట్లు చేయాలి అలాకాక అగ్రరాజ్యాలుఒకవైపు సైప్రస్‌కు మరోవైపు టర్కీకి లండగా రంగంలోకి దిగితే సైప్రస్ సర్వనాశనమైపోతుంది; ప్రపంచంలో ఉద్రిక్తతలు పెచ్చు పెరుగుతాయి. ఈ విషయంలో అమెరికాపై ఎక్కువబాధ్యత ఉన్నది. గ్రీస్ టర్కీలు రెండూ నాటో కూటమి రాజ్యాలు. సైప్రస్ శ్రేయస్సు దృష్ట్యా నే గాక, నాటోకూటమి శ్రేయస్సుకోసం కూడా ఈ రెండు రాజ్యాల మధ్య యుద్ధాన్ని అమెరికా తప్పించి సమయోచితతో సహకరించేట్లు చేయాలి. లేకపోతే నాటో కూటమే విచ్ఛిన్న మౌతుంది.

ఇక టర్కీకూడా సైప్రస్ రాజ్యాంగ సమస్య యుద్ధం ద్వారా పరిష్కరించడం సాధ్యం గాదని, సర్వప్రపంచం గుర్తించిన ఒక స్వతంత్రరాజ్యాన్ని ఈ రోజులలో దురాక్రమణ ద్వారా ఆక్రమించడం దుస్తరమని గ్రహించడం మంచిది. ఇప్పుడు సైప్రస్‌లో ఉన్న 6 వేల సమితి సైన్యం శాంతిభద్రతలను, టర్కిష్‌అల్పసంఖ్యాకుల ప్రయోజనాలను కాపాడగలదు; అలాగే సమితి మధ్యవర్తిద్వారా రాజ్యాంగ సమస్య పరిష్కారం కావచ్చు. కావలసినదల్లా సమితి కృషికి తోడ్పడటమే; సమితి నిర్ణయాలను టర్కీ గౌరవిస్తే, గ్రీస్, సైప్రస్‌లు కూడా తప్పకుండా గౌరవిస్తాయి. శాంతంగా వ్యవహారం పరిష్కారమౌతుంది.

దక్షిణాది ఉక్కు ఫ్యాక్టరీ:

ప్రాజెక్టునివేదికలు అందిన తరువాతే స్థలనిర్ణయం

శ్రీ సంజీవరెడ్డి వివరణ: ఆంధ్రకు జరిగిన అన్యాయాన్ని సరిచేయాలని ముఖ్యమంత్రి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) మహబూబ్‌నగర్, ఆగస్టు 9:

గోవా-హోస్పేట్, విశాఖపట్నం-బైలదిల్ల, సేలం-నెవేలీ-ఈ మూడు ప్రదేశాలలో ఎక్కడ ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పబడుతుందో యిప్పుడు చెప్పడం సాధ్యంకాదు. ఈ మూడు ప్రాంతాలలో ఉక్కు ఫ్యాక్టరీలను నిర్మించే ప్రతిపాదనలపై శేషలము ప్రాథమిక నివేదికలు మాత్రమే అందాయి. సమగ్రమైన, పూర్తి వివరాలతో కూడిన ప్రాజెక్టు నివేదికలు అందినపిమ్మటకానీ ఏది ఉత్తమమైనస్థలమో నిర్ణయించడం సాధ్యం కాదని కేంద్ర ఉక్కు, గనుల మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి చెప్పారు.

నేడిక్కడ సూర్యలక్ష్మి నూలుమిల్లు'కు ప్రారంభోత్సవం జరుపుతూ, విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తే, అందుకు కావలసిన కోకింగ్‌కోల్ (బొగ్గును) ఏ బైళ్లదిల్లనుండో లేదా ఏ ఆస్ట్రేలియాలాంటి ఇతర దేశాల నుండో దిగుమతిచేసుకోవాలని, ఇది ఎంత ఖర్చుతో కూడి ఉన్నదనీ శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ, "పరిశ్రమల విషయంలో ఆంధ్రకు ఇది వరకటి ప్రణాళికల కాలములో న్యాయం చేకూరలేదు. అన్యాయము జరిగింది. దానిని సరిచేయాలన్నదే మా వాదన. లేకపోతే ప్రజలలో అసంతృప్తి హెచ్చుతుంది. అసంతృప్తి మరీ పెరిగినప్పుడు దానిని అదుపులో ఉంచడము ప్రభుత్వానికికూడా సులభ సాధ్యముకాదు" అని హెచ్చరించారు.

శ్రీ సంజీవరెడ్డి ఇక్కడచేసిన ప్రసంగాన్ని విన్నవారు విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పే అవకాశము దాదాపు లేనట్లు అనే అభిప్రాయాని వచ్చారు.

శ్రీ సంజీవరెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగార్లు ఇరువురూ దేశంలో పారిశ్రామికాభివృద్ధి విషయములలో ఉన్న అసమానతలు తొలగవలసిందనే నొక్కి వక్కాణించారు.

'భారతదేశములో ఏ రాష్ట్రము వారైనా ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు స్థాపించవచ్చు. మేము అభ్యంతరపడ్డాము కూడా. అయితే, ఆ పరిశ్రమలలో ఉద్యోగావకాశాల విషయములో మాత్రము స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వవలసి ఉంటుందని స్పష్టముచేయదలచుకున్నాను" అని ముఖ్యమంత్రి స్పష్టము చేశారు.

రైపెన్నులు పొందినవారు త్వరలో నూలుమిల్లును నెలకొల్పక పోయినట్లయితే, వారి రైపెన్నులను రద్దుచేయాలని కేంద్ర మంత్రి శ్రీ సంజీవరెడ్డి సూచించారు. 'తాను తినడు' ఒకరిని తిననియ్యడు' అనే పద్ధతిని ఆయన తీవ్రముగా నిరసించారు.

ముఖ్యమంత్రి ప్రసంగము

తమ అధ్యక్షోపన్యాసములో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇలా అన్నారు: "పారిశ్రామికముగా ఆంధ్రప్రదేశ్ ఎంత వెనుకపడి వున్నదనే విషయము శ్రీ సంజీవరెడ్డికి తెలుసు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మన రాష్ట్రాన్ని పరిశ్రమల విషయములో ఇతర రాష్ట్రాల స్థాయికి తేవాలని ఆయన కృషిచేశారుకూడా. శ్రీ సంజీవరెడ్డికి కేంద్రములో నేడు మంచి పలుకుబడి ఉంది. ఆయన పరిశ్రమలు విషయములో ఆంధ్రకు న్యాయము చేకూరేలా చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ సంజీవరెడ్డి సూటి అయిన మనిషి. నిర్మొగమాటముగా మాట్లాడుతారు. అందువల్ల ఆయనను కొంతమంది అపార్థము చేసుకుంటూ ఉంటారు. నాకు ఆయనకు రెండు దశాబ్దాలపైగా సన్నిహిత సంబంధం ఉంది. ఆయన ఒకపని చేయాలనుకున్నప్పుడు ఎన్ని అడ్డంకులు వచ్చినా వాటిని అధిగమించి సాధించి తీరుతారు. ఇలాంటి నాయకుడు నేడు కేంద్రములో ఒక ముఖ్యమైన శాఖను నిర్వహిస్తూ ఉండటము మన అదృష్టము.

ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలను స్థాపించడానికి ఎంతో అవసరమువుంది. ఇక్కడ పరిశ్రమలు స్థాపించాలని ముందుకు వచ్చేవారికి ప్రభుత్వము అన్ని సదుపాయాలూ చేస్తుంది. అయితే, ఏదో తప్పనిగిరిపర్తిలో తప్ప, అదికూడా ఏవో ముఖ్యమైన సాంకేతికపదోద్యోగాలకు తప్ప సాధ్యమైనంతవరకు ఇక్కడ స్థాపించే పరిశ్రమలలో స్థానికులకే అవకాశము ఇవ్వాలి.

1962లో ఆంధ్రప్రదేశ్‌లో 18 నూలు మిల్లులు స్థాపించడానికి రైపెన్నులు మంజూరు చేయించాము. కారణాంతరాలవల్ల ఈ మిల్లుల స్థాపన విషయములో ఎంతో జాప్యము జరిగింది. అయితే ఈ 18 మిల్లులలో ఒకటయిన 'సూర్యలక్ష్మి'వారు ఒక ఏడాదిలోగానే మిల్లును స్థాపించి, ఉత్పత్తిని గూడా ప్రారంభించగలగడము ముదావహము.

ఈ నూలు మిల్లుల రైపెన్నుదారుల ఇబ్బందుల నివారణకు ప్రభుత్వము పూనుకుంటుంది. 6 నూలుమిల్లులు ఈ ఏడాదిలోగాను, మరో 6 మిల్లులు వచ్చే ఏడాది జూలై నాటికి మిగిలిన 6 మిల్లులు వచ్చే సంవత్సరాంతానికి, పూర్తవుతాయి. ఒకటి, రెండు మిల్లుల విషయము నాకు అనుమానముగా ఉంది. అయినా వచ్చే సంవత్సరాంతములోగా ఈ మిల్లులన్నీ ఉత్పత్తి ప్రారంభిస్తాయని ఆశిస్తున్నాను.

పారిశ్రామికంగా ఆంధ్రప్రదేశ్‌కు ఉజ్జ్వల భవిష్యత్ ఉంది. ఇన్నేళ్లుగా జరిగిన లోపము కనీసము నాలుగ్గేళ్ల సంచలన ప్రణాళికలలోనైనా పూరింపబడుతుందని ఆశిస్తున్నాను."

తమ ప్రసంగంలో రాష్ట్ర అభివృద్ధికి శ్రీ సంజీవరెడ్డి చేసిన కృషిని ముఖ్యమంత్రి శ్లాఘించారు. రాష్ట్ర ప్రజల అభ్యర్థనతికి శ్రీ సంజీవరెడ్డి ఎనలేని కృషిచేశారని ముఖ్యమంత్రి కొనియాడారు.

ఆంధ్రలో ఎక్కువ కేంద్ర పరిశ్రమలు నెలకొల్పాలని తాము అంటూ ఉండటము, అంతా ఆంధ్రకే కావాలని కాదని, దేశంలోని ఇతర ప్రాంతాలను నిర్లక్ష్యము చేయాలన్న ధోరణితో తాము ఈ వాదన తేవడములేదనీ ముఖ్యమంత్రి తమ ప్రసంగములో స్పష్టము చేశారు.

శ్రీ సంజీవరెడ్డి ప్రసంగము

దాదాపు గంటకు పైగా చేసిన సుదీర్ఘ ప్రసంగములో, ఆంధ్రప్రదేశ్ అభ్యర్థనతికి తాము ఇన్నాళ్లుగా చేసిన అనన్యసామాన్య కృషిని గురించి ఏకరువుపెడుతూ, శ్రీ సంజీవరెడ్డి ఇలా అన్నారు:

"నేను వారానికొక దక్షిణాది పర్యటనలో పెనూరు, మద్రాసు, ఆంధ్రప్రదేశ్‌లను సందర్శించాను. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికముగా వెనుకబడి ఉన్నదని ముఖ్యమంత్రి చెప్పినదాంట్లో అతిశయోక్తి ఏమీలేదు. అది నిజమే. కాని శేషలము భారీ పరిశ్రమల స్థాపనతోనే ప్రజలు బాగుపడ్డారని అనుకోవడము రాష్ట్రము ఎంతో వృద్ధి చెందుతుందని భావించడము భ్రమయే కాగలదు. ఉదాహరణకు బీహారు చూడండి. అక్కడ కేంద్రీకరించబడినంతత స్థాయిలో పెద్ద పరిశ్రమలు మరి ఏ ఇతరరాష్ట్రములోనూ నెలకొల్పబడలేదు. పెద్ద ఉక్కు ఫ్యాక్టరీనీ అక్కడే ఉన్నాయి. ప్రత్యేకత రురియా బొగ్గు గనులు అక్కడే ఉన్నాయి. పెద్ద యంత్ర పరికరాల కర్మాగారాలు బీహారులోని రాంచీ ప్రాంతములోనే ఉన్నాయి. కాని ఇన్నివున్నా, అక్కడ ప్రజల తలసరి సగటు ఆదాయము దేశము అంతటిలోకి అక్కువగా ఉన్నది. రెండోవైపున పంజాబును చూడండి అక్కడ చెప్పుకోతగ్గ పెద్ద పరిశ్రమ ఒకటీ లేదు. ఉన్నవన్నీ చిన పరిశ్రమలే. బీహారు ప్రజలకంటే పంజాబు ప్రజల స్థితే ఎంతో మెరుగుగా ఉంది. అందువల్ల మనము చిన్న, మధ్య రకపు పరిశ్రమలను ప్రోత్సహించవలసి ఉంది.

చిన్న పరిశ్రమలను ప్రోత్సహించాలని నేను అన్నప్పుడు పెద్ద పరిశ్రమల ప్రాధాన్యతను తక్కువగా అంచనా వేస్తున్నటు భావించరాదు. పెద్ద పరిశ్రమల విషయంలో ఆంధ్రప్రదేశ్ బాగా వెనుకబడి ఉందని నాకు తెలుసు. ఈ పరిస్థితిని సరిదిద్దడానికి నేను డిల్లీలో శక్తివంచనలేకుండా పాటుపడుతున్నాను. కనీసం ఆంధ్రకు అన్యాయము జరుగకుండా ఉండేట్లు అయినా చూస్తాను. ఈ విషయములో ముఖ్యమంత్రి సర్వవిధాలా కృషిచేస్తారని ఆశిస్తున్నాను.

ఉక్కు, గనులు శాఖ నాకు బాగా పరిచయము లేనిది. నాకు పారిశ్రామిక వేత్తలు ఎవరూ స్నేహితులుగా లేరు. నాకు ఇప్పుడు బాగా అపరిచయమైన శాఖను అప్పగించారు. ఇది నాకు ఒక సవాలువంటిది. ఈ సవాలును నేను ఆహ్వానించాను.

4వ ప్రణాళికలో బొకారో ఉక్కు కర్మాగారము నిర్మాణము అవుతుంది. 4వ ప్రణాళికలో మరికొన్ని ఉక్కు కర్మాగారాలను నిర్మించుకోవలసిన అవసరం తప్పకుండా ఉంటుంది. గోవా—హోస్పేట, బైలదిల్ల—విశాఖపట్నం, సేలం—నేవేలీ—ఈ మూడు ప్రాంతాలలో ఉక్కు ఫ్యాక్టరీ ఎక్కడ నిర్మించబడుతుందో ఇప్పుడు చెప్పడం సాధ్యంకాదు. ఎందుచేతనంటే ఇంతవరకు ఈ ప్రతిపాదనలకు సంబంధించిన ప్రాథమిక దస్త్రాలు మాత్రమే పూర్తి అయినవి. ఈ పథకాలకు సంబంధించిన సమగ్రమైన నివేదికలు తయారుచేయబడినప్పుడే పై మూడు ప్రాంతాలలో ఏది ఉత్తమమైన స్థలము అని నిర్ణయించడము సాధ్యమవుతుంది.

నిజాయితీగల ఉక్కు ఫ్యాక్టరీని స్థాపించాలనే కోర్కెను ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సభ్యసమ్మతముగా బయటపెట్టారు. అలాగే నేను ఈ విషయాన్ని ఇదమిత్థముగా ఇప్పుడు ఏమీ చెప్పలేను. ఇదే విషయాన్ని నేను వైజాగ్‌లోనూ, మద్రాసులోను చెప్పాను. పై మూడు ప్రదేశాలలో ప్రతిదానికీ సాధకబాధకాలున్నాయి. అనుకూల అననుకూల పరిస్థితులూ ఉన్నాయి. విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తే అందుకు అవసరమైన కోకింగ్ బొగ్గును ఏగ్గా లభిస్తుందో, లేదా ఏ ఆస్ట్రేలియా లాంటి ఇతర దేశాల నుండో దిగుమతి చేసుకోవాలి. ఇది ఎంతో ఖర్చుతో కూడిఉంది. అలాగే హోస్పేట, నెవేలీలకు కూడా చిక్కులు ఉన్నాయి. ఏదో నేను ఈ ప్రాంతము వాడినికదా అని అన్నీ ఆంధ్రప్రదేశ్‌కే యిస్తామనడము పిలుపేదు కదా. నేను 40 కోట్ల ప్రజలకు మంత్రిని. దేశ ప్రజల అందరి క్షేమము నేను దృష్టిలో పెట్టుకోవాలి కానిష్టమువలో నేను ఈ పదవిలో ఉండడానికి అర్హుడను కాజాలను. ఈ సమస్యపై తీసుకునే ఏ నిర్ణయమైనా దేశ ప్రజల బాగుతకు భంగము కలిగించేట్లు ఉండరాదు. దక్షిణాది రాష్ట్రాలు ఉక్కు ఫ్యాక్టరీ మాకు కావాలంటే మాకు కావాలి? పోట్లాడు కోవడము క్షేమమనిపించదు.

మద్రాసు, పెనూరు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు ముగ్గురూ కూర్చొని ఉక్కు ఫ్యాక్టరీని 4వ ప్రణాళిక కాలంలో ఫలానాచోట నెలకొల్పనని చెప్పమనండి. నేను నిస్సంకోచముగా అంగీకరిస్తాను. లేదా, ఈ పథకాల నివేదికల పరిశీలనానంతరం ఏది ఉత్తమమైనదని తేలితే, అక్కడ ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించుదాము. నేను ఆంధ్రుడనే. అందుకు గర్విస్తున్నాను కూడా. ఆంధ్ర ప్రజల ప్రయోజనాలకు హాని జరుగుతూ ఉంటే చూస్తూ, పూరుకోను. అలాగే ఏ యితర సోదర రాష్ట్ర ప్రజలకు హాని కరమైన కార్యక్రమాన్ని కూడా నేను సహించను అని స్పష్టంగా చేయదలచుకున్నాను.

నేను ప్రతికలవారికి ఒకే ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. అదేమంటే, వివిధ రాష్ట్ర ప్రజల మధ్య సామరస్యాన్ని పెంపొందించి, దేశ ఐక్యతను దృఢతరము చేయడానికి పత్రికలు కృషిచేయాలనేదే నా విజ్ఞప్తి. మొత్తము దేశం శ్రేయస్సును గమనించకుండా సంకుచిత రాష్ట్ర తత్వముతో ఆయా రాష్ట్రాలలోని పత్రికలు ఆయా రాష్ట్ర కోర్కెలను సమర్థించడానికి పూనుకుంటే సమస్య పరిష్కారంకాదు. ప్రతి దానిని యోగ్యతా యోగ్యతలనుబట్టి నిర్ణయించుకోవడానికి పూనుకున్నప్పుడే దేశం ముందుకు పోతుంది. నా విధానము ఇదే. తిరుపతి వేంకటేశ్వరుడు, శ్రీశైల మల్లికార్జునుల సాక్షిగా నేను యీ మాట చెబుతున్నాను. ఇలా చేయలేనప్పుడు ఒక్క క్షణము కూడా యీ పదవిలో ఉండను. తక్షణము నా పదవికి రాజీనామా చేస్తాను. నెల్లి మూవూతో వ్యవసాయము ప్రారంభిస్తాను."

శ్రీ సంజీవరెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పరిపాలనా సామర్థ్యాన్ని కొనియాడారు.

సభకు మంత్రులు డా. ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య, పి. వి. నరసింహారావు, మాజీ గవర్నరు డా. బూర్గుల రామకృష్ణారావు, రాష్ట్ర విద్యుత్శక్తి బోర్డు అధ్యక్షుడు శ్రీ జె. వి. నరసింగరావు, డా. జి. ఎస్. మేల్కోటే, రాష్ట్ర ఫైనాన్షియల్ కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ బిక్కిన వెంకటరత్నం, శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ, శ్రీ జోజిరెడ్డి, ప్రభుత్వ ప్రముఖ అధికారులు శాసనసభ్యులు హాజరయ్యారు. మిల్లు డైరెక్టర్లబోర్డు అధ్యక్షులు శ్రీ రాజస్వామాలాల్‌పిట్టీ ముఖ్యమంత్రికి, కేంద్రమంత్రికి స్వాగతము పలికారు. మిల్లు మేనేజింగు డైరెక్టరు శ్రీ లక్ష్మీనారాయణ అగర్వాల్ వందనసమర్పణ గావించారు.

హాజీపీ.ఎస్.పి సభ్యులసభ

భోపాల్, ఆగస్టు 10: పీ.ఎస్.పీ. పూర్వ సభ్యులపరిషత్ నిన్న ఇచ్చట జరిగినప్పుడు, వారంతా కాంగ్రెస్‌లో చేరడానికి నిశ్చయించుకున్నారు.

ఈ మహాసభలో ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అశోక మెహతా మాట్లాడారు. దాదాపు 100 మంది సభ్యులు అప్పుడే కాంగ్రెస్‌లో చేరేందుకు దరఖాస్తులు పెట్టుకొన్నారని, కాంగ్రెస్ సభ్యత్వపు పత్రాలపై సంతకాలు చేశారని ఆయన చెప్పారు. వీరిలో మధ్యప్రదేశ్ శాసనసభకుచెందిన 7 గురు సభ్యులు, ఒక పార్లమెంటుసభ్యుడు వున్నారని ఈ సభను ఏర్పాటుచేసినవారు ఆ అనంతరం ప్రకటించారు. ఇందుకు కాంగ్రెస్ అధ్యక్షుని ఆమోదం లభించిందనికూడా పేర్కొన్నారు.

డిగాల్ తరువాత...

గాలిజమ్ ఒక రాజకీయ తిద్యమంగా దాదాపు పూర్తిగా తన నాయకునిమీదనే ఆధారపడి ఉంటుంది.

వాషింగ్టన్ - మాస్కోల అధిపత్యాన్ని విరక్కవిస్తూ అమెరికాకు దాదాపు హామనవలసిన హోతువులు ఇప్పుడు అంతరిస్తున్నాయని జనరల్ డిగాల్ ఇటీవల చెప్పారు.

ఫ్రెంచి ప్రజలకు ఒక విచిత్రమైన ప్రశ్న— అంత సజావుగా ఉండని ప్రశ్న ఒక్కటి వచ్చిపడింది. దానినుంచి వారు నెమ్మదిగా తేరుకోగలిగారు.

డిగాల్‌లేని ఆయుధ రిపబ్లిక్ సంగతి ఏమిటి? యిదే— ఆ ప్రశ్న. ఇటీవల జనరల్ డిగాల్‌కు శస్త్ర చికిత్స జరిగింది. ఆ సందర్భంలో దేశంలో ఒక రకమైన గందరగోళము, ఒక రకమైన అవ్యవస్థ ఏర్పడ్డాయి. ప్రజల్లో తా మేమై సాలామా, దేశం ఏమైపోతుందా అన్న విచిత్రమైన భయం కూడా ఏర్పడ్డది. దీనిపిట్టి డిగాల్ అంటే ఫ్రెంచ్ వారికి ఎంతటి అభిమానము, ఎంతటి నమ్మకము ఉన్నదో తెలుతుంది. అంతేగాక ఆయన సాధించిన ఘన కార్యాలు సామాన్యమైనవి కావని కూడా అర్థం అవుతున్నది.

ఫ్రెంచి రాజ్యాంగం ప్రకారం డిగాల్ దేశాధ్యక్షుడుగా ఏడు సంవత్సరాలపాటు ఉండవచ్చు. వచ్చే సంవత్సరాంతానికి యీ వ్యవధి పూర్తికాదు అందువల్ల యింకోసారి దేశాధ్యక్ష పదవిని వహించటమా-వహించక పోవటమా-యిప్పుడప్పుడే ఆయన తేల్చుకో నవసరంలేదు. అయితే డిగాల్ ఎప్పుడు తాను ఏమి చేయదలచుకున్నా ముందుగా చెప్పరని, చేయదలచుకున్న పనిని పూర్తిచే దాస్తారని, అందువలన ఆయన అధ్యక్ష పదవికి యింకోసారి నిలబడరా దనుకున్నా దానిని గురించి తొందరగా చెప్పే మనిషి ఆయన ఎప్పుడూ కాదని తెలుతోంది. మధ్యంతరపు ప్రభుత్వాల పద్ధతి డిగాల్‌కు ఎప్పుడూ రుచించదు. కాబట్టి డిగాల్ ఉద్దేశ్య తేలుటలో తెరిలు టానికి చాలా కాలం పడుతుంది.

ఇప్పు డాయనకు శస్త్ర చికిత్స జరిగింది. దానినుంచి ఆయన బాగా కోలుకున్నారు. ఏమైనా పెద్దవాడు గనుక యింకోసారి అధ్యక్ష పదవిని వహించటం ఆయనకు పడబట్టులో యిష్టం లేకపోవచ్చు. ఈ విషయం ఆయన బయటికి రాస్తారు.

ఆయన చాలా విచిత్రమైన వ్యక్తి. శస్త్ర చికిత్స జరిగి రెండు మూడు నెలలైన గడవకముందే అధికారమంతా తాను

శ్రీ
గె విన్ స్టేప్
[ఎస్. ఎస్. ఎస్. నిలేజర్]

స్వీకరిస్తున్నానని ప్రకటించారు. అధికారం పుచ్చుకున్నారు.

డిగాలిజమ్ ఒక రాజకీయ తిద్యమం. దాని అవగాహనలు వాటుకునిమీద ఆధారపడి ఉంటాయి. ఈ ప్రకటనకు అర్థం అదే.

జనవరి 31 న డిగాల్ పుట్టిన రోజు ఖరులో మాట్లాడుతూ యిట్లా అన్నారు.

"రెండు సంవత్సరాల్లో నేనేం చేస్తానో మీరు అడుగుతున్నారు. నేను మీకు సమాధానం చెప్పను. చెప్పదలచుకోలేదు."

నిరుడు సెప్టెంబర్‌లో ఫ్రాన్స్‌లో ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తున్న సందర్భంలో డిగాల్ తాను రెండవసారి దేశాధ్యక్ష పదవిని వహించటాన్ని గురించి ఒక సారి ప్రస్తావించారు.

అప్పు డిలా అన్నారు.

"ఫ్రెంచి ప్రజలకు ఏది ఉపయోగకరమో, ఫ్రెంచి ప్రజలు ఏది ఆశిస్తారో అదే రిపబ్లిక్ అధ్యక్షుడు జనరల్ డిగాల్‌కు ముఖ్యంగా కావలిసినది. ఒక పాఠ శాలాధ్యక్షుడు పాటు ఫ్రెంచి ప్రజలకు దీనిని సమర్పిస్తాను. నిగమాలనే నేను ఛాదిస్తున్నాను. నా కింకా దార్ఢ్యం ఉన్నది కాబట్టి యీ కృషి కొనసాగించాలనే నేను నిశ్చయించుకున్నాను."

అయితే మాజీ బ్రిటిష్ ప్రధానమంత్రి శ్రీ మాక్మిలన్‌తో—ఈ ఉభయులూ బాగా సఖ్యంగా ఉన్నప్పుడు ఒకసారి ఆంతరంగికంగా జరిపిన సంభాషణలో డిగాల్ ఈ విధంగా అన్నారు. "ఫ్రాన్స్ అడపా తడపా మాత్రమే ఒకరిచేత పరిపాలింపబడటానికి అనువు తిస్తుంది. ఫ్రాన్స్ చరిత్రను ఆ పాంతం అవలోకించినప్పుడు ఈ విషయం బోధ పడుతుంది. అప్పుడు గూడా సుమారు ఏడు సంవత్సరాలపాటు మాత్రమే. నా కింకా వాలుగు సంవత్సరాలు గడువుంది."

"తాను తలపెట్టిన కార్యక్రమంలో చాలా భాగం యింకా నిర్వహించబడవలసి ఉండగా రంగనంనుంచి డిగాల్ నిష్క్రమించరాదు" అని అధ్యక్షుని అనుచరులలో ఒకరు ఎలిసీ భవనంవద్ద యిటీవల గట్టిగా కోరినప్పుడు "అది ఎప్పుడూ అట్లాగే ఉంటుంది" అని ఆయన ఎదురు సమాధానం చెప్పారు.

ఏమైనప్పటికీ డిగాల్ స్థానే వచ్చే వ్యక్తి పరిపాలించవలసి ఉండే దేశం 1950 లో ఆయన స్వీకరించిన దానికంటె ఎక్కువ సుస్థిరంగా ఉంటుంది. సామ్రాజ్యంగా ఉండిన ఫ్రాన్స్, యూరోపియన్ రాజ్యంగా పరిణామం చెందింది. ఈ పరిణామం ఎంతో సాఫీగా జరుగలేదు. దీనికి ముఖ్యంగా జనరల్ డిగాలే కారణం. యూనిట్‌లోను, ప్రపంచంలోను సూదా జాతీయ సాధనలకు క్రొత్త పూచలను పుష్పించనారంభించారు. సుఖ భోగాయ లంటుయుండు అనుభూతంకాని ఒక ప్రమాదాన్ని నెరుల్చి నిరిగారు.

అదేవిధి వ్యాధాపాంగల రాజకీయ వాయుమండలంలోనికి జనరల్ డిగాల్, తనపూర్వపు అధ్యక్షుని విధానాల ప్రయోజనాన్ని, ఘనతను పుటికి పుచ్చుకున్నారు. ఫ్రాన్స్‌యొక్క ప్రత్యేక లాగ్యాలను పునాదులు 1

మిగతా సరుకులధరలు లెక్కకట్టే ధాన్యం ధరల నిర్ణయం

వ్యవసాయార్థిక సంక్షేమంద్వష్ట్యా ప్రభుత్వం సిద్ధ : సుబ్రహ్మణ్యం హామీ

బొంబాయి, ఆగస్టు 8:

ప్రభుత్వం ఏర్పాటుచేయదలచుకున్న వ్యవసాయసరుకుల ధరల సంఘం, ఆహారధాన్యాల ధరలు నిర్ణయించేటప్పుడు వాణిజ్యపంటల ధరలను, పరిశ్రమలు తయారుచేసే వ్యవసాయేతర సరుకులధరలనుకూడా పరిగణించగలదని కేంద్ర ఆహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు ఇక్కడ ప్రకటించారు.

ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసిన ఈ సంఘం, వ్యవసాయ సరుకుల ధరల సంఘానికి పరిశీలన నిమిత్తం నివేదించదగు విషయాలను నిర్ణయించగలదని మంత్రి చెప్పారు. ఆహారధాన్యాం ధరలను, కేవలం వాటినే దృష్టిలో ఉంచుకుని నిర్ణయించే వీలు లేదనీ, యావత్తువ్యవసాయ ఆర్థిక వ్యవస్థ సంక్షేమంద్వష్ట్యా వాణిజ్య పంటల, వ్యవసాయేతర వస్తువుల ధరలనుకూడా పరిశీలించటం అవసరమనీ ఆయన నొక్కిచెప్పారు.

శ్రీ సుబ్రహ్మణ్యం ఇక్కడ మహారాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతోనూ, ధాన్యవర్తకుల, మహారాష్ట్ర శాసనసభ వాణిజ్య సంఘాల ప్రతినిధులతోనూ రోజల్లా మంతనాలు జరిపిన అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ, ఆహారధాన్యాల ధరల పెరుగుదలను నిరోధించేందుకు ప్రభుత్వం కొన్ని పథకాలను శ్రద్ధగా పరిశీలిస్తోందన్నారు. ఆ యా లేఖ ఇందుకు సంబంధించి తాము తీసుకోదలచిన చర్య లేమిటో తెల్పడానికి ఆయన నిరాకరించారు. "సమయం వచ్చినప్పుడు వాటిని ప్రకటిస్తాను." అనికూడా అన్నారు.

వచ్చేనెలలో కేంద్ర ప్రభుత్వం ఆస్ట్రేలియానుంచి దిగుమతి చేసుకుంటున్న 1 లక్ష టన్నుల మేలు రకం గోధుమలలో "గణనీయమైన భాగాన్ని" మహారాష్ట్ర ప్రభుత్వానికి లభింపచేయగలమని శ్రీ సుబ్రహ్మణ్యం హామీ ఇచ్చారు. దీనివల్ల మేలురకం గోధుమలకు మహారాష్ట్రలో ఉన్న గిరాకీ తీరగలదని ఆయన ఆశించారు. జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబరు మాసాలకుగాను వెలకు 1 లక్ష టన్నుల చొప్పున ఆహార ధాన్యాలు లభించజేయడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చినకోటాను పెంచాలంటూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి పాను మీతో పరిశీలించవలసివస్తుందన్నారు.

అయితే ఆహార మండలాలు ఉండటం వల్ల మహారాష్ట్ర వ్యాపారస్థులను, మిగిలిన రాష్ట్రాలకంటె, ప్రత్యేకించి పంజాబ్ కంటె గోధుమలు దిగుమతి చేసుకునేందుకు అనుమతించే లేదనిమాత్రం స్పష్టంచేశారు. ఇప్పటి పరిస్థితులకాలంనుంచి ఆహారధాన్యాల మార్కెట్‌లోకివస్తేముందు గోధుమమండలాన్ని పునఃపరిశీలించటం జరుగుతుందని తెల్పారు.

ప్రభుత్వం ఏర్పాటు చేయదలచిన ఆహార ధాన్యాల వ్యాపారసంస్థనుగూర్చి వచ్చిన ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ, వచ్చేవంటకాలం నాటికి ఏర్పాటు కానున్న ఆ సంస్థ వెంటనే గుత్తవ్యాపారానికి పూనుకోదనీ, అది కొనుగోలు స్థాయిలో స్పెక్యులేట్ వ్యాపారస్థులతో పోటీపడగలదనీ శ్రీ సుబ్రహ్మణ్యం తెలియచేశారు. అయితే అవసరమైనప్పుడు టోకు వ్యాపారస్థులనుంచి ధాన్యం సేకరించే అధికారం దానికి ఉండగలదన్నారు.

ధాన్యం మార్కెట్‌లోకి ప్రవేశించడానికి అవసరమైన తగు యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం కోరిందనీ, ఇందువిషయంగా అయ్యేఖర్చులో కొంతభాగంకేంద్రభరించగలదనీచెప్పారు. ఆహారధాన్యాలకేవలనింగ్‌నుగూర్చిఅడుగగా, ప్రధానపరిశీలనకుగురాలలో అమలరించదగు దీర్ఘకాలిక చర్యగా దానిని పరిశీలించవచ్చునని మంత్రి చెప్పారు.

సరఫరాలకుమించి గిరాకీ డిండటం దృష్ట్యా కొన్ని సంవత్సరాలవరకూ ఆహారధాన్యాలను కొద్దిగానో, గొప్పగానో దిగుమతి చేసుకోక తప్పదనీ, అయితే "కట్టుదిట్టమైన నిధానం" అనుసరించటంద్వారా ఒక సంవత్సరంలోకంటే మరొక సంవత్సరంలో దిగుమతులు తగ్గించుకునే వీలు ఉంటుందనీ శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. ఐదు సంవత్సరాల అనంతరం ఆహారధాన్యాలను ఈ నాడు లేదా భవిష్యత్తులో కొచ్చు స్థాయిలో దిగుమతి చేసుకోవలసిన అవసరం ఉండదని ఆయన ఆశించారు.

పి. ఎల్. 480 ఒప్పందం క్రింద అమెరికానుంచి ఆహారధాన్యాలను దిగుమతి చేసుకొనటంవల్ల మన వ్యవసాయోత్పత్తి కొంతవరకూ దెబ్బతింటోందటమూ ఒదిలేశారి చేసిన సూచనను ఆయన అంగీకరించారు.

భారతదేశం ఆహార ధాన్యాలను ఇతోధికంగా పండించుకో గలిగేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయ పనిముట్లను, నిపుణులసేవను సమకూర్చడానికి అమెరికా రజ్యే, పశ్చిమజర్మనీసహా పెక్కుదేశాలు సంసిద్ధత వెల్లడించాయనీ ఈసహాయం స్వీకరించటంవల్ల మనం విదేశీ దవ్యం ఖర్చుపోయేవలసిన అవసరం ఉండదనీ తెల్పారు ఈ విషయం పరిశీలనలో ఉంది. త్వరలోనే ఒక నిర్ణయానికివస్తాం," అని కూడా వివరించారు.

విశాఖపట్నం నీటి సరఫరా పథకం

హైదరాబాద్, ఆగస్టు 8: విశాఖపట్నం మునిసిపాలిటీ నీటి సరఫరా పథకము అమలుకు మిత్రప్రభుత్వము నుండి 72,74,000 లు అప్పు కోరినట్లు లుస్తోంది.

త్రిపాఠి విజయం

యు.పి.కాంగ్రెస్ అధ్యక్షుడుగా: 3 ఓట్లు మెజారిటీ

న్యూఢిల్లీ, ఆగస్టు 9: ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా శ్రీ కమలాపతిత్రిపాఠి ఇవాళ ఓట్లు తిరిగిలెక్కించిన సందర్భంలో ఎన్నికైనారు. మెజారిటీ మూడు ఓట్లు మాత్రం.

మొత్తం ఓట్లు	617.
త్రిపాఠికి వచ్చిన ఓట్లు	310
గుప్తాకు వచ్చినవి	307

యు. పి. కాంగ్రెస్ అధ్యక్షపదవికి లోగడ గుప్తా ఎన్నికవడం, ఈ ఎన్నిక తీవ్ర వివాదానికి తోనుకాగా చివరకు ఓట్లు తిరిగి లెక్కించవలసిందని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ తీర్పునివ్వడం పాఠకులకు విదితమే.

వియత్నాం సంఘటనలు

భారత్ వైఖరిపై ప్రధాని శాస్త్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 8: ఆగ్నేయాసియాలో శాంతి పునఃస్థాపితంకావాలని భారత్ గాఢంగా వాంఛిస్తున్నదని, ఇటీవలి సంఘటన పలమూగాంగా యుద్ధం సంభవించడం వాంఛనీయంకాదని విశ్వసిస్తోందని ప్రధాని శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి నేటి సాయంత్రం విలేఖరులతో జరిపిన ఇష్టాగోష్ఠిలో అన్నారు.

వియత్నాం, లావోస్ గురించి ప్రస్తావిస్తూ భద్రతామండలి వాటి విషయమై ఏమి చేయనున్నదో వేచి చూడాలని భారత్ భావిస్తోందని చెప్పారు. ఉత్తరవియత్నాం ప్రతినిధి మండలి సమావేశానికి పోజరుకావడంపట్ల తమ ఆశ్చర్యం వెలిబుచ్చారు. అదే జరిగితే దక్షిణ వియత్నాంప్రతినిధికూగా బహుశః పోజరుకావచ్చునన్నారు. అంతర్జాతీయ కంట్రోలుకమిషన్ అధ్యక్షపదవి భారతప్రతినిధి కివ్వబడిందని కనుక శాంతి నెలకొనేట్లు చేయడం భారత్ విధి అని వివరించారు. 1954 జెనీవాసమావేశంకాగానే ఏర్పడిన పరిస్థితి తిరిగి నెలకొనాలని అమెరికాచేసిన సూచనను సమర్థించారు. శ్రీ జాన్సన్ లేఖకు తాము సమాధానం ఇంకా ఇవ్వలేదని తెలిపారు. లావోస్ విషయమై సోవియట్, పోలిష్, ప్రతిపాదనలను శ్రీ శాస్త్రి బలపరచారు. జెనీవాఒప్పందానికి ముందుగానే లావోస్‌లోని మూడువర్గాలు సమావేశమై ఎప్పందానికి రావడం మంచిదని సూచించారు. ఎక్కడయినా ఆ సమావేశం జరుగనవచ్చని అది జరుగని సమయంలో 14 రాజ్యాల సమావేశం జరుపడం ద్వారా తగు పరిష్కారం సాధించాలని చెప్పారు.

టోంకిన్ సింధుశాఖ పరిణామాలగురించి దర్యాప్తు జరపాలని ఉత్తరవియత్నాం అంతర్జాతీయ కంట్రోలు కమిషన్‌కుచేసిన అభ్యర్థన మంచిదేనని భారత విదేశాంగ శాఖ పరిశీలిస్తున్నట్లు తెలిసింది. దీన్ని గురించి కమీషన్ అధ్యక్షుని నివేదికకై ప్రభుత్వం ఎదురు చూస్తున్నదని అధికార వర్గాలవారు తెలిపారు.

ఆందోళనతగదుకర్నూలులో ముఖ్యమంత్రి హితవు

కర్నూలు, ఆగస్టు 9: ఆహారసమస్య అధిధరం సమస్యలను పరిష్కరించటానికి ఆందోళన విధానాన్ని అనుసరించవద్దని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు ఉదయం కర్నూలు పురపాలకసంఘం సమర్పించిన పౌర పన్నాదానికి సమాధానం యిస్తూ హితవు చెప్పారు.



జూలై 31 న పాపట్ల వ్యవసాయకళాశాల ఆవరణలో ప్రీ ప్రొఫెషనల్ బ్లాకు నూతన భవనాలకు శ్రీ ఓ. పుల్లారెడ్డి (ఐ. సి. ఎస్.) శంకుస్థాపన చేసినప్పటి చిత్రం. గుంటూరు జిల్లాకలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి కళాశాల ప్రిన్సిపాల్ డా॥ బి. అప్పలనాయుడు ప్రభృతులను యిందులో చూడవచ్చు.

ధాన్యపు మండలాలు రద్దు చేయరాదు

పంజాబ్ ముఖ్యమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 8: ఆహారధాన్యాల సరఫరా, రవాణాల సందర్భంలో ఏర్పరచిన మండలాలను రద్దు చేయరాదనీ, రద్దుచేస్తే అధికలాభాలు ఆర్జించేవారికి తలవొగ్గినట్లేనని పంజాబ్ ముఖ్యమంత్రి రాం కిషన్ అన్నారు.

పంజాబ్ ప్రభుత్వంయొక్క ఈ అభిప్రాయాన్ని కేంద్రానికి తెలియజేసినట్లుకూడా వారు చెప్పారు.

తమ మంత్రివర్గం ఏర్పడి నెలరోజులు ముగినవర్యాక శ్రీ రాం కిషన్ నేడు పత్రికాగోష్ఠి జరిపారు.

పంజాబ్ ప్రభుత్వోద్యోగులు కైరాన్ హడావుడిలో కోల్పోయిన ఆత్మ విశ్వాసాన్ని, ధైర్యాన్ని తిరిగి పొందారనికూడా ఆయన అన్నారు.

కోయంబత్తూరుజిల్లా నదులకు వరదలు

వైరరకియం కరూరుమధ్య రైళు నిలుపుదల

కోయంబత్తూరు, ఆగస్టు 9: నిన్నటి నుండి కోయంబత్తూరు జిల్లాలోని అమరావతినది వరదల్లో వున్నట్లు నేడు ఇక్కడికి అందిన వర్తమానముద్వారా తెలుస్తున్నది.

కొరింజపాడదగ్గర అమరావతిలో కలిసే షణ్ముగనదికూడా వరదల్లోవుంది. కొబ్బరి తోపులు, వరిచేలు మునిగిపోయాయి. పశ్చిమ కనుమల్లో భారీ వర్షాల ఫలితముగా అమరావతి రిజర్వాయరుకు ఎక్కువగా నీరు చేరుతున్నందున మిగులు నీటిని వదిలివేస్తున్నారు. వైరరకియం—కరూరులమధ్య అమరావతి వంతెనభద్రముగాలేనందున రైల్వే అధికారులు నిన్న రాత్రినుండి ఈరెండు స్టేషనుల మధ్య సరసరి రాకపోకలను నిలివివేశారు.

భవానీసాగర్‌కూడా శీఘ్రంగా నిండిపోతున్నది. నీలగిరులలో రోజుకు 10 లేక 12 అంగుళాల చొప్పున వారమురోజులుగా వర్షము కురుస్తున్నది.

వృత్తి కళాశాలల్లో చేరుటకు పరీక్ష

విశ్వ విద్యాలయాలకు ప్రభుత్వం సూచన

హైదరాబాద్, ఆగస్టు 8:—ప్రీ యూనివర్శిటీ పరీక్షలలో విద్యార్థుల నిర్వహణలేగాక వృత్తి కళాశాలల్లో చేరదలచుకున్న విద్యార్థులకు ప్రవేశపరీక్ష నిర్వహిస్తే బాగుంటుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఇటీవల రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులకు సూచించింది.

కర్నూలు పురపాలక సంఘంనారి పౌర సన్మానసభ్రముకు సమాధానము ఇస్తూ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి ఈ విషయాన్ని వెల్లడించారు.

పరీక్షలలో ఎక్కువ మార్కులకొసమే గాక విద్యార్థులలో నిశ్చయత, శీలము పెంపొందుటకు శ్రద్ధవహించాలని తల్లి దండ్రులకు ముఖ్యమంత్రి విజ్ఞప్తిచేశారు.

ప్రభుత్వానికి ప్రతిపక్ష నాయకుని బకాయిలు

బీహార్ శాసనసభలో స్వతంత్రపార్టీ నాయకునిపై ముఖ్యమంత్రి ఆరోపణలు

పాట్నా, ఆగస్టు 7: బీహార్ శాసనసభలో మంత్రిమండలిపై ప్రతిపక్ష నాయకుడు శ్రీ కామాక్ష్య నారాయణ్‌సింగ్ తెచ్చిన అవిశ్వాస తీర్మానంపై చర్చకు సమాధానం ఇస్తూ ముఖ్యమంత్రి శ్రీ సాహీ, ఆయన తమ్ముడ, తన కుమార్లమీద చేసిన ఆరోపణల నన్నింటిని సాపవర్తికంగా ఖండించారు. అంతేగాక శ్రీ కె. ఎన్. సింగ్‌పై ప్రత్యారోపణలు చేశారు.

ఆ ఆరోపణలు ఈవిధంగా ఉన్నాయి:

(1) చూటా నాగపూర్ బ్యాంకు దైవ్యానికి శ్రీ సింగ్ కారకులు. ఆ బ్యాంకు దెబ్బ తినడంవల్ల, నాలోసహా ఎంతోమంది డిపాజిటర్లు నాశనమైపోయారు. ఈ బ్యాంకులో తాము తమ కుమార్తె పెండ్లికిగాను 20 వేల రూపాయలు దాచుకొని ఉన్నామని ముఖ్యమంత్రి శ్రీ సాహీ చెప్పారు.

(2) ప్రతిపక్ష నాయకుడు బీహారు ప్రభుత్వానికి పూర్వపు రాయ్‌మోర్ సంస్థానం కవులు క్రింద 5.5 కోట్ల రూపాయలు ఇంకా బకాయి పడి ఉన్నారు. హైకోర్టు ఈ కవులను 2.5 కోట్లకు తగ్గించింది. దానినిగూడా శ్రీ సింగ్ చెల్లించలేదు. (ఇప్పుడు దీని సంగతి సుప్రీంకోర్టు విచారణలో ఉన్నదని శ్రీ సింగ్ ఈ సందర్భంలో పేర్కొన్నారు.)

(3) శ్రీ సింగ్ రాబడిపన్ను క్రింద ప్రభుత్వానికి ఇంకా 42 లక్షల రూపాయలు కట్టవలసి ఉంది. అందువల్లనే ఆయనకు మైకా గనుల లైసెన్సు మంజూరు చేయబడలేదని ముఖ్యమంత్రి శ్రీ సాహీ అన్నారు.

తమ కుమార్లను గురించి చేయబడిన ఆరోపణకు సమాధానం ఇస్తూ ముఖ్యమంత్రి శ్రీ సాహీ ఇట్లా అన్నారు :

"నా కుమారులలో ఒకనికి 10 లక్షల విలువగల కాంట్రాక్టు ఇప్పించబడినట్లు ప్రతిపక్షం ఆరోపణ నిరాధారమైంది. ఆ వాకుమారుడు పిచ్చి ఆసుపత్రిలో ఉన్నాడు. నా కుమారుడు శ్రీ సోమేశ్వరప్రసాద్‌కు సింగ్‌భూమ్ జిల్లాలో గనులు కవులకు ఇప్పించబడినట్లు చేయబడిన ఆరోపణ గూడా నిరాధారమైంది. సింగ్‌భూమ్ జిల్లానుంచి ఆరు లారీల బెరిల్ ఖనిజాన్ని తోలుకుపోయినాడన్న వార్త గూడా నిరాధారమైంది. (ఇక్కడ శ్రీ సాహీ ఈ విషయాన్ని గూర్చి దర్యాప్తు చేసిన మేజిస్ట్రేటు నివేదికను ఉట్టంకించారు.) నాకుమారుడు రాధాకాంత్ సాహీ హజారీబాగ్‌లో విద్యార్థుల ఊరేగింపును నడిపించాడని అన్న ఆరోపణ ఉంది. కాని, పోలీసు అధికారుల నివేదికలే ఇది నిజం కాదంటున్నాయి. నా కుమారుడు శ్రీ రామేశ్వరప్రసాద్‌ను ప్రాంతీయ రవాణాబోర్డులో చేయడం తప్పంటున్నారు. అందులో నాకు తప్పేమీ కన్పించడం లేదు. నా యీ కుమారుడు గూడా ప్రజావాది. నాయకుడు. 1942 ఉద్యమంలో పాల్గొన్నాడు. నా రెండవ కుమారుడు సోమేశ్వరప్రసాద్ తాలూకు సిమెంటుతో భారీతో పోలీసులు అతణ్ణి పట్టుకున్నారన్న ఆరోపణ ఉంది. పరియైన పత్రాలు లేనందువల్ల అ దారీని పట్టుకున్నారు. అతర్వాత కాగితాలు చూపించగా దాన్ని వదిలిపెట్టారు. అంతేగాని, అతడు ముఖ్యమంత్రి కుమారుడైనందువల్ల వదిలిపెట్టలేదు.

తనమీద వచ్చిన కొన్ని ఆరోపణలకు శ్రీ సాహీ ఇట్లా సమాధానం చెప్పారు : శాసనసభ్యత్వ సభ్యుడు శ్రీ పరమానంద్ నాకు ఒక కారును బహూకరించాడంటున్నారు. అతను నాకు మిత్రుడు. అతనికి నేను చాలా ఋణపడి ఉన్నాను. కాని, కారు అతను కొని ఇయ్యలేదు. నేనే కొనుక్కున్నాను. మంత్రి అంటూగూడా కాకముందు నీడికి కారేమిటి? అని నా మిత్రులు అసూయచెందుతున్నారు. అంతే.

పాకిస్తాన్‌నుంచి అమెరికా గోధుమ

కరాచీ, ఆగస్టు 5: పాకిస్తాన్ ఇప్పటిదాకా లక్షటన్నుల అమెరికన్ గోధుమనుగురించి భారత్ ఆలోచిస్తున్నది. ఇది తూర్పు పాకిస్తాన్‌నుంచి సమ్మతి అవుతుంది. పి. ఎల్. 480 క్రింద పాకిస్తాన్ ఈ గోధుమలను తెప్పించుకున్నది. తూర్పు పాకిస్తాన్‌లో ఇప్పటికీ సరుకు మిగులుగా వున్నందున భారత్‌కు సమ్మతిచేస్తే ఉభయులకు లాభకరమని భావించబడుతున్నది.

భారత్‌కు 30 లక్షల టన్నుల గోధుమలు అమ్మకం

నాలుగేళ్లనాటి ఒప్పందం కాలపరిమితి పెంచుతూ అమెరికా నిర్ణయం

వాషింగ్టన్, ఆగస్టు 8: భారతదేశంలో ధాన్యం కొరతను నివారించడంలో తోడ్పడేందుకు, అమెరికా నాలుగు సంవత్సరాలనాటి ఒక ఒప్పందంక్రింద 30 లక్షల టన్నుల గోధుమలు భారతదేశానికి విక్రయిస్తోందని అమెరికా అధికారులు నేడు తెలియజేశారు.

1960 మేనెలలో కుదిరి ఈ ఒప్పందం 130 కోట్ల డాలర్లు విలువచేసే 1 కోటి 60 లక్షల టన్నుల గోధుమలు, పది లక్షల టన్నుల బియ్యం సరఫరా చేసేందుకు అవకాశం కల్పించింది.

ధాన్యం ఖరీదును రూపాయలలో చెల్లించేందుకు ఒప్పందం వీలుకలిగించింది. అయితే రవాణా ఖర్చులలో కొంతభాగం డాలర్లలోనూ ఇతర ఖర్చులలోనూ చెల్లించవలసి ఉంటుంది.

ఈ నాలుగేళ్ల ఒప్పందం కాలపరిమితి ఈ ఏడు మే మాసంలో తీరిపోయినప్పటికీ భారతదేశం ఒప్పందం సరకు గోధుమలు పూర్తిగా కొనుగోలు చేయలేదని అధికారులు వివరించారు.

భారతదేశంలో కరువు ఏర్పడే ప్రమాదం కనిపిస్తున్నందువల్ల ఒప్పందం కాలపరిమితిని పొడిగించి, మింతా 30 లక్షల టన్నుల గోధుమలు కొనుగోలు చేసేందుకు దానికి అవకాశం కల్పించటం జరిగింది.

సెప్టెంబర్ నాటికి నెలకు 5 లక్షల టన్నుల గోధుమలు నౌకలకు ఎత్తేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలిసింది.

ధాన్య అమ్మకం విషయంలో భారతదేశంతో కొత్త ఒప్పందాలేవీ చేసుకోలేదని అధికారులు నొక్కివక్కాణించారు.

ఢిల్లీ వ్యాపారస్థుల అక్రమాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 8: ధర నరలను పరిశీలించడానికి ఇటీవల కొందరు అధికారులు ఢిల్లీ మార్కెట్‌లోకి వెళ్లి నప్పుడు వారు అక్రమంగా దుకాణదారులు ఖరీదు ఇవ్వడానికి నిరాకరించారనీ, కొందరు పెద్ద అడితీదారు ప్రధాని శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి నేడు లోక్‌సభకు తెల్పారు.

అలాంటివే పరిశీలనకు వచ్చినట్లు కూడా తెలియనివ్వాయనీ, అయితే వాటిని పేర్కొనటం తమకు ఇష్టంలేదని ప్రధానమంత్రి విలేఖరులకు తెలియజేశారు.

కొందరు దుకాణదారులు అగ్గిపెట్టెలను ఒక నయాపైసా ఎక్కువధరకు అమ్ముతున్నారని కూడా ప్రధానమంత్రి తెల్పారు.

వ్యాపారస్థులు నిర్ణీతధరలకు కట్టుబడి ఉండేట్లు చూచేందుకు, జిల్లా అధికారులు మరింత శ్రద్ధగా పనిచెయ్యటం అవసరమని ఆయన నొక్కివక్కాణించారు.

బి. బి. సి. తప్పుడువార్త

ఉత్తరప్రదేశ్‌లో ఆకలిచావులు సంభవించాయంటూ ఇటీవల బి. బి. సి. ప్రసారం చేసినవార్త "పూర్తిగా నిరాధారమైన"దని కేంద్రప్రభుత్వ రేడియో, సమాచారశాఖ ప్రతినిధి ఒకరు నేడు తెలియజేశారు.

బి. బి. సి. వార్తను, రేడియో, సమాచారశాఖమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి దృష్టికి తీసుకునివెళ్లగా, ఆమె దానినిగూర్చి దర్యాప్తు జరిపించారు.

జిల్లా మేజిస్ట్రేట్లనేగ దర్యాప్తు చేయించమీదట ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, దేశీయాంగశాఖకు పత్రహానం పంపుతూ, రాష్ట్రంలో ఆహారపరిస్థితి క్షీణించాగానుండి, కొన్ని సందర్భాలలో దోపిళ్లు జరిగినా, ఆకలిచావులు ఎక్కడా సంభవించలేదనీ, బి. బి. సి. ప్రసారంచేసిన వార్త అసత్యమైనదనీ తెలియజేశారు.

టిపెన్ గంజ్ పత్రికల నిజాయితీ

పటేహార్, ఆగస్టు 8: భారత్ సేవక్ సమాజ్‌చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకుని గడువారంలో కనీసం నిజ ధాన్య వర్తకులు కొన్నివేల మణుగుల ఆహారధాన్యాలను, సబ్ డివిజనల్ అధికారికి అప్పగించాని నేడు ఇక్కడి అధికారులు తెలిపారు.

ఈ సరుకులో సుమారు 26 వేల మణుగుల బియ్యం, 8 వేల మణుగుల గోధుమలు, 3 వేల మణుగుల పప్పులు, 2 వేల మణుగుల ఆవనూనె ఉన్నాయి. ఆహారధాన్యాలు, ఆవనూనెను సరిసమానమైన ధరలకు విక్రయించేందుకు వర్తకులు అంగీకరించారు.

పాకిస్తాన్ తెప్పించిన అమెరికా గోధుమ

లక్షటన్నులు భారత్‌కు సరఫరా

కరాచీ, ఆగస్టు 9: పి. ఎల్. 480 క్రింద తెచ్చుకున్న అమెరికా గోధుమల్లో 1 లక్ష టన్నులను తూర్పు పాకిస్తాన్ సరిగ్గా సమయ చేయదలచిన విషయమై ప్రధాన సంప్రతింపులు జరపడానికి పాక్ ఆహార మంత్రిత్వ శాఖలోని అన్నలాదికారులు న్యాయాల విషయంలో బయల్దేరి వెళ్లారు.

నిల్వచేయబడిన గోధుమలను పరిశీలించటానికి కెనడా ప్రభుత్వం నిర్మించేయబడుతున్న భారత ఆహార మంత్రిత్వశాఖ అధికారిలో అడుగ నిర్ణయాలు జరుపుతారు.

ఉత్పత్తులు చేసుకోవటంలో ఈ ఒప్పందం ప్రధాన పాత్ర. గోధుమ నిల్వలను కాపాడుకోవటానికి వాటిని దిగుమతి చేసుకుంటున్నది. అమెరికా పి. ఎల్. 480 కార్యక్రమంక్రింద ఆ మొత్తం గోధుమలు తరుగు అభ్యర్థనైనప్పుడు భారత్ వాటిని పాకిస్తాన్‌కు తిరిగి యిస్తుంది.

అమెరికా భారత్, పాకిస్తాన్ చేసుకోదలచిన ఈ ఒప్పందపు అంగీకారం చూపిందని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

మంచి పుస్తకాలు

ఉద్భుత పుస్తకరిధులు: ప్రత్యేకంగా సమ్మిళితచే కొన్నివందల చిన్నకథలున్న గొప్పపుస్తకం వెల రూ. 3-50
చిత్రకథలు: పంచతంత్రాలు, కిలాస సమ్మిళులు, బిగిపక్షమందలు ఎన్నో కథలు సులభంగా చేసే మాతాలు వెల రూ 3-50
ప్రపంచ ప్రసిద్ధకథలు: మిదాసుకుమారుడు, బంగారానికి మించినవేలను, కోడిగుడ్డేనా, కుమారుడు వెల 3-50. పోస్టుఖర్చులు లేదు. క్రింది పేర్కొనబడిన పుస్తకాలు మీకు కావలసినవి బి పి పద్ధతిలో పంపబడును

దేశమేవ పుమరణలు, సలహారు, అంత

డాక్టర్ వృత్తి చేయండి!



విరామకాలంలో ఇంటిలో పోస్టల్ ట్యూషన్‌ద్వారా హోమియోపతి చదివి, గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజిద్వారా డిప్లొమాపొందండి. ప్రాస్పెక్టస్ ఉచితం.

INDIAN HOMOEOPATHIC COLLEGE (APM), JULLUNDUR CITY





విజయవాడలో మరో పది చౌకదుకాణాలు

కలెక్టరుకు పురపాలక సంఘం విజ్ఞప్తి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 8: విజయవాడలో మరొక 10 చౌకదుకాణాలను తెరిపించి, బియ్యం కిలో 46 పైసల వంతున అమ్మే ఏర్పాటును చేయనలసిందని విజయవాడ పురపాలక సంఘం జిల్లా కలెక్టరును కోరుతూ తీర్మానించింది.

ఈ దుకాణాల నిర్వహణకు రు. 50 చేలు ప్రభుత్వము అదనముగా ఇవ్వాలనీ, లేదా ఆదు నుతియిస్తే తామే దానిని వినియోగించి చౌక డిపోలను తెరువగలమని కూడా ఈ తీర్మానములో పేర్కొన్నారు.

నెలకు దు 150 లు అంతకు తక్కువ రాబడిగలవారికి బియ్యం రేషన్ కార్డులను యివ్వవలసినదని కలెక్టరును కోరారు.

ఈ దుకాణాలను తెరిపించి వాటి నిర్వహణకు కొంతమంది కౌన్సిలర్లతో సలహా సంస్థలను ఏర్పాటు చేసుకొనదనికి ఈ తీర్మానము చేర్కొనకు అధికారాన్ని యిస్తోంది. పట్టణములోని ఆహారపరిస్థితిని గురించి చర్చించేందుకు కౌన్సిల్ నిన్నపాయంత్రము చైర్మన్ శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుద్దూస్ అధ్యక్షతన అత్యవసరముగా సమావేశమైనది. మున్సిపల్ కౌన్సిల్ కాంగ్రెసుపార్టీ నాయకుడు శ్రీ బసవ అప్పలస్వామి తీర్మానాన్ని ప్రతిపాదించగా, ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. వి. రాఘవయ్య బలపర్చారు.

శ్రీమతి ఆర్. మనోహరం, శ్రీ పాతిన చిన్న, కె. హనుమయ్య, బి. కొండలరావు ముప్పగువారు మాట్లాడారు. ప్రస్తుతము ఈ పట్టణములో 20 చౌక డిపోలు ఉన్నాయి.

మైసూరుకు బందరు అక్కుళ్లు ఎగుమతి

బందరు, ఆగస్టు 2 : బందరు నుండి బెంగుళూరుకు 12750 బస్తాల అక్కుళ్లు బియ్యం బస్తాలు 17 వాగన్లలో ఎగుమతి కాబడుతున్నాయి. మొన్న 26 బాక్సు నాగెన్లు లోగడ మిల్లర్లు పెట్టిన ఇండెట్లు ప్రకారం వచ్చాయి.

రాత్రి ప్రొద్దుపోయే వరకు జిల్లా

సహకారరంగంలో ప్రత్యేక కార్యక్రమాలు

ప్రగతి మదింపుకు కేంద్ర సమాజ వికాస, సహకారశాఖ పూనిక

న్యూఢిల్లీ, ఆగస్టు 9: సహకార రంగంలో ప్రత్యేక కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, మైసూరు, కేరళ రాష్ట్రాలలో ఎట్లా అమలు జరుగుతున్నవి, వాటి సమస్యలు ఏమిటి? ఈ మొదలైన విషయాలను కేంద్ర సమాజవికాస, సహకార శాఖవారు పరిశీలన చెయ్యడానికి యోచన చేస్తున్నారు.

ఆ కార్యక్రమాలు ఇవి: (1) సాంద్రవ్యవసాయం జరుగుతున్న ప్రాంతాలలో సహకార సంఘాల అభివృద్ధి; (3) సహకార మార్కెటింగు—ప్రాసెసింగు: వినియోగదార్ల సహకార సొసైటీలు, వ్యవసాయ రీసైలాన్సు కార్పొరేషన్ వలసపోయేందుకున్న సహాయం.

ఈ కార్యక్రమం ప్రకారం పైన్నాన్న పేర్కొన్న రాష్ట్రాలలో పంట బుణము సర్దుబాటు ప్రవేశపెట్టవలసి వుంది. ఆ సర్దుబాటు ఈ రాష్ట్రాలు ప్రవేశపెట్టినదీ, లేనిదీ గూడా తెలుసుకోవాలని కేంద్ర సమాజ వికాస, సహకారశాఖ కోరుతున్నది. ఈ అప్పులు వివిధరీతులుగా ఇస్తున్నారు. వాటినెట్లా వసూలుచేస్తున్నారు. మొదలైన వర్తమానాన్నిగూడా కేంద్రానికి ఈ రాష్ట్రాలు అందజేయవలసి వుంటుంది. అంతేగాక సాంద్రవ్యవసాయం అమలు జరుగుతున్న ప్రాంతాలలో పెద్దపంటలు ఏమిటి? వాటి కీటకాలు, అప్పులు కనూలయ్యే లేదీ మొదలైన విషయాలను గూడా రాష్ట్రాలు తెలియజేయవలసివుంటుంది.

రాష్ట్రాలలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల అభివృద్ధినిగురించి గూడా ప్రత్యేక గతిని పరిశీలన జరిపించవలసిందిగా రాష్ట్రాలను కేంద్రశాఖవారు కోరుతున్నారు. కేంద్ర సహకారశాఖవారు సంఘాలను పటిష్ట పరచడానికి తీసుకున్న చర్యలను, సాధించిన అభివృద్ధిని గూడా ఈ రాష్ట్రాలు కేంద్రశాఖకు విన్నవించుకోవలసి వుంటుంది.

ఎరువులు, విత్తులు, వ్యవసాయపరికరాలు, క్రిమిసంహారకాలు, జాడ్యనివారకాలను వంపిణీ చేయటలో మార్కెటింగు సంఘాలు ప్రస్తుతం నిర్వహిస్తున్న పాత్రను, ఇటువంటివనులు నిర్వహిస్తున్న మార్కెటింగ్ సొసైటీల పరిశీలనను, వారు వంపిణీచేస్తున్న సరుకుల పరిమాణాలను తెలుపవలసిందిగా గూడా కేంద్ర శాఖ రాష్ట్రప్రభుత్వాలను కోరింది.

సహకార సేద్యానికి ప్రోత్సాహం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పథకం

హైదరాబాద్, ఆగస్టు 8: సహకార శాఖలో కలిసి రాష్ట్రంలో సహకారసేద్యమును మరింత ప్రజాదరణ పొందింపజేసేందుకుగాను రాష్ట్రప్రభుత్వము సర్వయత్నాలు చేస్తున్నది.

సహకార సమితి సేద్యసంఘాలద్వారా లాభసాటియగు ఏ ఒక్క భూమిలేనివారికి కేటాయించేనిమిత్తము వివిధజిల్లాల్లో సాగుకు అయి ఉన్న భూమిని అట్టివారికు ఒక పథకమును రచించారు.

నెల్లూరు, అనంతపురం, కర్నూలు, కరీంనగర్ జిల్లాల్లో 800 మంది భూమిలేని ప్రజలకు 5 వేల యకరాల మెట్ట, కొంత మాగాణి భూమి ఇచ్చి పునరావాసము కల్పించడములో ఈ సంవత్సరమున కార్యక్రమం ప్రారంభమైంది. భూమిలేనివారు సహకారసమితి సేద్యసంఘంగా ఏర్పడి దీటుగా కృషి ప్రారంభించారు.

కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో సాగుకు అయిఉన్న ప్రభుత్వ బంజరులో తూర్పు పాకిస్తాన్ కాందిశీకులకు పునరావాసము కల్పించే మరొక పథకముకూడా వున్నది.

హిందీ వ్యతిరేక పోరాటం

నిరంతరం కొనసాగాలని రాజాజీ

మద్రాస్, ఆగస్టు 8: ఇంగ్లీషుస్థానే హిందీ అధికారభాషగాకుండా నిరోధించడానికి నిరంతర పోరాటం కొనసాగాలని శ్రీ సి. రాజగోపాలాచారి నిన్న చెప్పారు. ఆ విధానము మారేవరకు విశ్రాంతి తీసుకోకూడదని ఆయన అన్నారు.

గోళకే హాల్లో తమిళ పుత్రసమురోమాల్లాడుతూ హిందీ ఎడల దక్షిణాదినున్న అయిష్టత ఉత్తరాదివారికి తెలియకుండావుందని, విరోధంగా హిందీని వేర్చుకుంటారులే లనే ధీమాతో వారు వున్నారని రాజాజీ చెప్పారు. హిందీ వ్యతిరేక ఉద్యమమును కొనసాగిస్తున్నందుకు డి. యం. కె. నాయకులను ఆయన అభినందించారు. హిందీ విషయంలో రాష్ట్రమంత్రుల ప్రకటనను నమ్మడానికి వీలులేదని వారు ఉత్తరాదివారికి, దక్షిణాది వారికి మందిగావుండటానికి యత్నిస్తున్నారని ఆయన చెప్పారు.

ఈనెల 3 వ తేదీన నెదర్‌లాండ్స్ విదేశాంగమంత్రి డా. జె. ఎం. ఎ. హెచ్. లూన్స్ ఢిల్లీ వచ్చినప్పుడు పాలం విమానాశ్రయంలో భారతవిదేశీ వ్యవహారాలమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ ఆయనకు స్వాగతమిచ్చారు.

దేశంఅంతటికీ మార్గదర్శకమైన పెందుర్తిబ్లాకు: శ్రీబౌల్స్ ప్రశంస

విశాఖవద్ద అమెరికన్ రాయబారి కార్యక్రమం

విశాఖపట్నం, ఆగస్టు 9: భారతదేశంలోని అమెరికా రాయబారి శ్రీ చెస్టర్‌బౌల్స్ యిక్కడ నిన్న మాట్లాడుతూ, విశాఖపట్నంలో అమెరికా సహాయంతో నడుస్తున్న ప్రాజెక్టులు ఎంతవరకు అభివృద్ధి సాధించాయో సమీక్షచేశారు: పెందుర్తిలోని జాతీయ విస్తరణ బ్లాకులో కొనసాగుతున్న సమాజ అభివృద్ధి కార్యకలాపాలను ఆయన పరిశీలించారు.

పెద్ద మొత్తంలో ఇనుప ఖనిజాన్ని ఎగుమతిచేస్తున్న విశాఖరేవు అభివృద్ధిని గురించి ఆయన ఎక్కువ ఆసక్తి ప్రదర్శించారు. విశాఖ రేవు అభివృద్ధి నిమిత్తం అమెరికా 184 లక్షల డాలర్లు యిచ్చిఉంది. ఇందులో 150 లక్షలు యిదివరకే వినియోగం అయింది. ఈ సహాయ పథకంక్రింద నాలుగు బెర్తులు నిర్మాణంలో ఉన్నాయి. ఓడలకు ఖనిజాన్ని ఎక్కించటానికి యాంత్రిక ప్రక్రియ, ఒరిస్సాలోని కిరుబురు, బైలెఏళ్ళ గనులనుంచి ఇనుపఖనిజాన్ని ఎగుమతి చేయటంకోసం రైలు, మార్గాన్ని నిర్మించటానికి కావలసిన యంత్రసామగ్రులకు అమెరికా సహాయం చేస్తున్నది.

పోర్టుట్రస్టు అధ్యక్షుడు శ్రీ ఓ. ఆర్. రెడ్డి రాయబారికి, ఆయనపరివారానికి, రేవులో యిప్పుడు పనులు జరుగుతున్న ప్రాజెక్టుల వన్నిటినీ చూపించారు.

శ్రీ బవుల్స్, ముందు నిర్దేశించుకోకుండానే, పెందుర్తి జాతీయవిస్తరణ బ్లాకును దర్శించారు. జిల్లాకలెక్టర్ శ్రీ కె. బి. విద్యాసాగర్ ఆయన వెంట ఉన్నారు. అమెరికన్‌రాయబారి, అబ్లాకులో అమలుజరుగుతున్న కుటీర పరిశ్రమలనుంచి చిన్నసిటివారులు, వ్యవసాయ కార్యకలాపాలవరకు అన్నివిషయాలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. సంచారుతిరిమితి అధ్యక్షుడు శ్రీ అప్పన సుబ్రహ్మణ్యంగుప్త రాయబారి శ్రీ బవుల్స్ పరివారానికి స్వాగతం చెప్పారు. అబ్లాకులో సర్వతోముఖంగా జరుగుతున్న అభివృద్ధి కార్యకలాపాల వల్ల శ్రీ బవుల్స్ హర్షం ప్రకటించారు. దేశంలోని మొత్తం అయిదువేలబ్లాకులు, ఇదేపద్ధతిలో చక్కగా పనిచేసేపక్షంలో దేశంలో ఆహారానికి లోటులనేది ఉండదన్నారు.

శ్రీ బవుల్స్ ఢిల్లీకుముందు యిక్కడి నౌకాస్థానాన్ని దర్శించినప్పుడు కమడోర్ జె. ఎన్. మెహ్రా, అక్కడ నిర్వహించబడుతున్న శిక్షణ సంస్థను ఆయనకు చూపించారు.

హిందూస్థాన్ నౌకానిర్మాణ కేంద్రంవద్ద మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ హెచ్. పి. రావుత్ రాయబారికి స్వాగతంచెప్పి అక్కడి కార్యాలవద్ద జరుగుతున్న పనులను వివరించి చెప్పారు.

నెల్లూరులో బియ్యం గరిష్ఠ ధరలు

వాడకపుదారుల అసంతృప్తి

నెల్లూరు, ఆగస్టు 9:—నెల్లూరు జిల్లాకు నిర్ణయించిన ఆహారధాన్యాల గరిష్ఠ ధరల పట్ల ప్రజల ఆక్షేపాన్ని వ్యక్తం చేస్తూ, ఆ ధరలను పునఃపరిశీలించవలసినదిగా నెల్లూరుజిల్లా వర్తకా రచయితల సంఘం ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

(స్వ. వి.)

బీహారు స్వతంత్ర పార్టీ రద్దు

మద్రాసు, ఆగస్టు 8: కేంద్ర వ్యవస్థా నిర్మాణసంఘం ఆదేశాలకుసారం వ్యవస్థానిర్మాణ ఉపసంఘం నేడు బీహారులోని స్వతంత్రపార్టీ విభాగమును రద్దుచేయాలని నిశ్చయించింది. స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ యం. ఆర్. మసాని ఒక పత్రికా ప్రకటనద్వారా తెలియజేశారు.

బీహారులోని పార్టీ విభాగమును 1964 మార్చి 28 న కేంద్రమండలి నియమించిన తాత్కాలిక కార్యవర్గాన్ని రద్దుచేయాలని ఉపసంఘం నిశ్చయించింది. రాష్ట్రశాసన సభలో అధికార ప్రతిపక్షముగా వుంటున్న పార్టీ బృందాన్ని కేంద్ర పార్లమెంటరీ బృందమాయిక్రింద పనిచేయు నలసిందిగా కోరారు. వెంటనే సమావేశమై నాయకుని, భరణ కార్యనిర్వాహకుని ఎన్నుకోవలసిందిగా శాసనసభ్యులని పార్టీబృందాన్ని కోరారు దస్త్రాలను, కాతా పుస్తకాలను, ఆస్తులను స్వాధీనము చేసుకోవలసిందిగా కేంద్ర కార్యాలయాన్ని కోరారు. బీహారువిభాగము పునర్నిర్మాణముగూర్చి అ తరువాత ఆలోచిస్తారు.

పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ కె. యం. మున్షీ, నిర్వాహక పునర్నిర్మాణమూని [illegible] యాన [illegible] శ్రీ యు. సి. [illegible] నేడు జరిగిన సమావేశానికి శ్రీ రంగా, శ్రీ యమ్. ఆర్. సంజీవప్పగారు, శ్రీ యం. రామస్వామి, శ్రీ యం. ఆర్. మసాని హాజరయ్యారు.

పి.సి.సి. అధ్యక్ష ఎన్నికకు సర్వసభ్య సమావేశం

ఆదేశం తెల్పుతూ కాంగ్రెసు అధ్యక్షుడికి శ్రీ మంతెన వెంకటరాజు లేఖ

హైదరాబాదు, ఆగస్టు 9: చెరు శ్రీ పి. బ్రహ్మయ్య స్థానంలో అధ్యక్షుని ఎన్నుకోవటానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘం సర్వసభ్య సమావేశాన్ని జరుపదలచిన విషయమై కాంగ్రెసు అధ్యక్షుని తక్షణం జోక్యం కల్గించుకోవలసిందిగా కోరుతూ ఏ.ఐ.సి.సి. సభ్యుడు శ్రీ మంతెన వెంకటరాజు కాంగ్రెసు అధ్యక్షునికి ఒక లేఖ వ్రాశారు.

లేఖలో యిలా వున్నది: "ముందుగా పార్టీ బాధితులను నికరం చేయకుండా, వాటిని సభ్యులకు లభ్యం చేయకుండా, ఇంకా ఆవేశ అవకతవకలతో ప్రదేశ్ కాంగ్రెసు సంఘాధ్యక్షుడి ఎన్నిక కాంగ్రెసు నిబంధనలకు విరుద్ధంగా జరిగినట్టు నేను 1964 మార్చి 24 వ తేదీన ఒక పిటిషను సమర్పించాను. తర్వాత ఒక లేఖనుకూడా వ్రాశాను. ప్రదేశ్ కాంగ్రెసు సంఘంలో వోటింగు సభ్యులు ఉన్నవారు 312 మంది మాత్రమే అని తెలిసింది. అంటే 8 మంది పి. సి. సి. సభ్యులకు ఒక ఏ. ఐ. సి. సి. సభ్యుని మాత్రమే ఎన్నుకోవలసి ఉన్నది. అనగా 39 మంది ఏ. ఐ. సి. సి. సభ్యులనుమాత్రం ఎన్నుకోవలసి ఉన్నది. కాని 46 మందిని ఎన్నుకోవటం జరిగింది ఇది కాంగ్రెసు నియమావళికి విరుద్ధం. యానతు, ఎన్నిక కాంగ్రెసు నియమావళి నిమిత్తంలేకుండా జరుగుతుంది. ఈ నియమాన్ని పక్కన పెట్టి తాడూబొంగరాలేకుండా ఇంత పరకు నటువంటిచర్య తీసుకోవటంలేదు.

"ఈ అవకతవకలతోడు ప్రదేశ్ కాంగ్రెసు సంఘాధ్యక్షుడి ఎన్నికసమయంలో విశాఖపట్నం నుంచి కోర్టు ఇంజక్షన్ ఆర్డరుయిచ్చింది. కాని ఈ ఉత్తర్వును అంక్షం చేశారు. ఇప్పుడు హైకోర్టుముందు కోర్టు ధిక్కారానికి సంబంధించిన కేసుఉన్నది.

"ఈ ఇంజక్షన్ ఉత్తర్వు ఇంకా అమలులో ఉన్నందున పి. సి. సి. కార్య నిర్వాహకుల ఎన్నికకు సర్వసభ్య సమావేశం జరిగేవీలులేదు. కాని 10 వ తేదీన ఈ సమావేశాన్ని జరుపదలచారు. కాంగ్రెసువాయకులు కాంగ్రెసు నియమావళిని మన్నించటంలేదు సరికదా వారిని కోర్టు ఉత్తర్వులన్నా భాతరులేదనే విషయం స్పష్టమవుతున్నది.

మీరీ ఆరోపణలను గూర్చి దర్యాప్తుచేసి పరిస్థితిని చక్కదిద్దుతారని ఆశించి ఆశభంగం చెందాను.

"ఇప్పటికైనా, మీరీ విషయాన్ని తీవ్రంగా పట్టించుకోగలరనే ఆశతో నేనీ లేఖ వ్రాస్తున్నాను."

దేశ నిర్మాణ కృషిలో ముస్లిముల పాత్ర

గవర్నరు హఫీజ్ ఉద్బోధ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 9: పంజాబు గవర్నరు శ్రీ హఫీజుమహమ్మద్ ఇబ్రహీం నేడు ముకరంజాహీరోడ్డులో ఆలీ కాటేజి వద్ద జమాయత్ ఉల్ ఉలేమావారు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు సమావేశంలో పాల్గొన్నారు.

గవర్నరుకు అధ్యక్షుడు శ్రీ హెచ్. ఎం. క్వామెర్, నవాబ్ టాహెర్ ఆలీఖాన్, శ్రీ అబూయూసుఫ్ ఎం. ఎల్. సి. శ్రీ అహ్మదుల్లాక్వాదెరి ఎం. ఎల్. సి. స్వాగతమిచ్చారు.

గవర్నరు హైదరాబాద్ ముస్లింల యోగక్షేమాలను విచారించారు. శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముస్లింల అభివృద్ధికు శక్త్యానుసారం పాటుపడుతున్నదని ఆయన అన్నారు ముస్లింలు దేశనిర్మాణ కార్యక్రమాలలో పాల్గొని దేశాన్ని పటిష్టంచేయాలని ఆయన కోరారు.

ముస్లిం వార్ఫ్‌బోర్డు నిర్వహణకుగూర్చి దాని అధ్యక్షుడు శ్రీ హెచ్. ఎం. పాసన్ గవర్నరుకు వివరించారు. గవర్నరు తగుసూచనలు యిచ్చారు.

రాష్ట్ర కార్మిక సలహా మండలి సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 8: ఆంధ్రప్రదేశ్ కార్మికసలహామండలి ప్రథమ సమావేశము కార్మికమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి అధ్యక్షతను గురువారంనాడు జరిగింది.

రెండవ కార్యదర్శి, కార్మికులతో సంబంధమున్నశాఖల కార్యదర్శులు, యజమానుల, కార్మికుల ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు.

పరిశ్రమలలో వాడకముదార్ల సహకార సంఘాలు, చౌకదుకాణాలను, కార్మికసంబంధాల సంఘాన్ని, కొన్ని పరిశ్రమలకు వేతన నిర్ణయ సంఘాన్ని ఏర్పాటుచేయవలసిన అవసరాన్ని చర్చించారు.

శ్రీ ఆర్. రామానందరావు (ఐ. యల్. టి. డి. కంపెనీ) వందనసమర్పణ చేశారు.

శ్రీ కృష్ణాలో (మింట్ జంక్షన్) ఫోన్: 32293
రోజుకు 3 ఆటలు 2.30, 6.15, 9.45
ప్రసాద్ ఆర్టు వర్కర్సువారి "ఇల్లరికం"
(రజతోత్సవ మహత్తర తెలుగు చిత్రం)
నటీనటులు: *నాగేశ్వరరావు, *జమున, *గుమ్మడి, *రేంగి, *గిరిజ.

కడుపు నొప్పికి, పైత్య వికారమునకు అజీర్ణమునకు, శీర్ణాశయ వాతములకు
జాండు అభయాసన్ బిళ్లలు
పెద్ద మందుల షాపు లన్నింటిలో లభించును

మీ కోసమే తయారైనది...
కొత్త లైఫ్‌బాయ్



చూడండి మీప్రియమైన లైఫ్‌బాయ్ కొత్తసొంపు. సుందరమైన కొత్త కాగితపుపై మూత. పట్టుకొనుటకు వాటమైన కొత్త ఆకారంగల బిళ్ల. మీకోసమే తయారైందనిపించుతుంది. దానితో స్నానం మీకు ఆరోగ్యవంతమైన హాయి గొలుపుతుంది. కొత్త లైఫ్‌బాయ్ సబ్బును నేడే కొనండి!

ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో అక్కడ ఆరోగ్యమువున్నది

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి. L.46-143 TD



బ్యాంక్ ఆఫ్ బరోడాలో కరెంట్ అక్కౌంట్‌ను ప్రారంభించి మీ వ్యాపారమునకు ఎక్కువ హోదాను కలిగించండి

తెలివైన వ్యాపారస్తులు ఒక పెద్ద బ్యాంకులో కరెంట్ అక్కౌంటును ప్రారంభించి దాని ద్వారానే చాంవరకు డబ్బు యిచ్చి పుచ్చుకోవడాలు జరుపుతారు. మీరు ఏ వ్యాపారము చేస్తున్నా, అది చిన్నదైనా, పెద్దదైనాసరే మీరూ ఒక కరెంట్ అక్కౌంటును ప్రారంభించండి. కరెంట్ అక్కౌంటులో మీరు ఎంత డబ్బునైనా వేయవచ్చును తీయవచ్చును మరియు ఎన్ని చెక్కులనైనా యివ్వవచ్చును. అంతే కాకుండా, బ్యాంక్ ఆఫ్ బరోడా యిచ్చే త్వరితమైన సర్వీసువలన మీ పని ఎంతో తేలికగా మరియు సౌఖ్యముగా అగుటకు మీరు సంతోషపడతారు.

కరెంట్ అక్కౌంటుద్వారా యిచ్చే చెక్కు డబ్బు ముట్టినట్లు రసీదుగాను, చెక్కుయొక్క కౌంటర్‌ఫాయిల్ మీకు ఒక రికార్డుగాను ఉంటుంది. అంతేకాక, మీ కాతాలో ఎంత డబ్బు నిలవ వున్నదీ బ్యాంకు మీకు క్రమము తప్పకుండా తెలియచేస్తుంది.

మేము అందచేసే అన్ని సౌకర్యములను గురించిన వివరములుగల 'మీ సేవే మా లక్ష్యం' అన్న ఉచిత పుస్తకము కావాలని వ్రాయండి.

ది బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్
(స్థాపితము: 1908) హెడ్ ఆఫీస్: బరోడా

జలుబులు, జ్వరంనుంచి రూఢియైన నివారణ, పొందండి



అనాసిన్ చాలా గుణకారి, ఎందుకనగా అది మందుల కూడిక—అల్పంగా వైద్యుని ఔషధ యోగంవంటిది—శీఘ్రంగా సంపూర్ణ నివారణ గలిగిస్తుంది.

- అనాసిన్‌లో వేగంగా నొప్పిని పోగొట్టే ఆసమాన పదార్థముల కూడిక గలదు.
- అనాసిన్, తలనొప్పిని కలిగించే సామాన్యకారణమైన నరములు చిరుపును సడలించును.
- అనాసిన్, జ్వరమును తగ్గించును.
- అనాసిన్, తరుచుగా నొప్పిని, జ్వరమును, అనుసరించే నీరసమును తొలగించును.

Registered User: GEOFFREY MANNERS & CO. LTD 2 బిళ్లలు 13 న.పై. మాత్రమె

అనాసిన్
చాలా మంచిది ఎందుకనగా అది 4 విధాల చర్య జరుపును

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. SriRamulu, Phone: Madras: 22244&21747. Hyderabad:42703.